# నిజం చెప్తుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట | శనివారం | 17-05-2025 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 4 | సంచిక:72 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## నష్టాలతో ముగిసిన భారత స్టాక్ మార్కెట్లు

దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం నష్టాలతో ముగిశాయి. ఇటీవలి కాలంలో నమోదైన లాభాల నేపథ్యంలో మదుపరులు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో, వారాంతపు చివరి ట్రేడింగ్ సెషన్‌లో కీలక సూచీలైన సెన్సెక్స్, నిఫ్టీ రెండూ నష్టాలను చవిచూశాయి.వివరాల్లోకి వెళితే, బీఎస్ఈ సెన్సెక్స్ 200.15 పాయింట్లు (0.24 శాతం) క్షీణించి 82,330.59 వద్ద స్థిరపడింది.

## పాక్‌కు తుర్కియే అండదండలు..

అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది జగమెరిగిన సత్యం. ఈ నేపథ్యంలో, భారత్‌తో చారిత్రకంగా సత్సంబంధాలు నెరుపుతున్నప్పటికీ, కొన్ని కీలక సమయాల్లో పాకిస్థాన్‌కు తుర్కియే అందిస్తున్న మద్దతు పలు ప్రశ్నలను లేవనెత్తుతోంది. ముఖ్యంగా, ఉగ్రవాదాన్ని ప్రేరేపిస్తూ, భారత్‌కు వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్న పాకిస్థాన్‌కు తుర్కియే ఎందుకు అండగా నిలుస్తోందనేది ఆసక్తికరమైన అంశం.

## ఓఆర్ఆర్ వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి

# ప్రణాళికలు సిద్ధం చేయాలి

### భవిష్యత్ విద్యుత్ అవసరాలపై సీఎం రేవంత్ రెడ్డి ఉన్నతస్థాయి సమీక్ష

- ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ తీగలు, టవర్లు లేకుండా భూగర్భ వ్యవస్థ ఏర్పాటుకు ఆదేశం
- హైదరాబాద్‌ను డేటా సెంటర్ల హబ్‌గా మార్చే ప్రణాళిక, నిరంతర విద్యుత్ సరఫరా కీలకం
- రానున్న మూడేళ్లలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరుగుతుందని అంచనా
- ఓఆర్ఆర్ వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచన
- ఈ ఏడాది ఇప్పటికే 17,162 మెగావాట్లకు చేరిన రాష్ట్ర విద్యుత్ డిమాండ్

రాష్ట్రంలో భవిష్యత్ విద్యుత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని, ప్రతిష్ఠాత్మకంగా నిర్మించ తలపెట్టిన ఫ్యూచర్‌సిటీలో విద్యుత్ సరఫరా వ్యవస్థ పూర్తిగా భూగర్భంలోనే ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఫ్యూచర్‌సిటీలో ఎలాంటి విద్యుత్ తీగలు, టవర్లు, స్తంభాలు పైకి కనిపించకుండా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో భూగర్భ విద్యుత్ లైన్ల వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఉప ముఖ్యమంత్రి, విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కతో కలిసి సచివాలయంలో విద్యుత్ శాఖ పనితీరు, భవిష్యత్ ప్రణాళికలపై ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు.



ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ నగరాన్ని అంతర్జాతీయ స్థాయిలో డేటా సెంటర్లకు ప్రధాన కేంద్రంగా (హబ్‌గా) తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తోందన్నారు. డేటా సెంటర్లకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అత్యంత కీలకమని, ఈ నేపథ్యంలో విద్యుత్ లైన్ల ఆధునికీకరణ, పటిష్టతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ఫ్యూచర్‌సిటీ నిర్మాణం ఈ లక్ష్యాలకు అనుగుణంగా ఉండాలని, అందులో భాగంగానే భూగర్భ విద్యుత్ వ్యవస్థకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో కూడా ప్రయోగాత్మకంగా స్మార్ట్‌పోల్స్‌ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.రానున్న మూడేళ్లలో రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరగనుందని అంచనా వేస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు. ఈ ఏడాది ఇప్పటికే రాష్ట్రంలో విద్యుత్ గరిష్ఠ డిమాండ్ 17,162 మెగావాట్లకు చేరిందని, ఇది గత ఏడాది కంటే 9.8 శాతం అధికమని తెలిపారు. 2025-26 నాటికి ఇది 18,138 మెగావాట్లకు, 2034-35 నాటికి ఏకంగా 31,808 మెగావాట్లకు చేరుతుందని అంచనా వేశారు. పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా సబ్‌స్టేషన్ల సామర్థ్యాన్ని పెంచాలని, నూతన విద్యుత్ ఉత్పత్తి ప్రణాళికలు రూపొందించాలని సీఎం ఆదేశించారు.అంతేకాకుండా, ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) వెంబడి సౌర విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు.

## భూభారతితో భూసమస్యలకు

# శాశ్వత పరిష్కారం

- రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యం
- నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సు
- ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం
- - మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.

8

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెప్పుతాం) రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శుక్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు




చేయనున్నట్టు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు.

## వడ్ల కొనుగోలును

# వేగవంతంగా పూర్తి చేయాలి

### - మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

మహబూబాబాద్ మే 16 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తా న్యూస్ )కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిశుక్రవారం హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు,




సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు

## సెలెబీ సెక్యూరిటీ క్లియరెన్స్‌లను రద్దు చేసిన కేంద్రం

న్యూఢిల్లీ,మే16,(నిజం చెపుతాం) పహల్గామ్ ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్ పరిణామాల నేపథ్యంలో పాకిస్థాన్ కు బాహాటంగా టర్కీ మద్దతిస్తుండడం తెలిసిందే. దాంతో, భారత్ లో వాణిజ్యపరంగా టర్కీకి ఎదురుగాలి వీస్తోంది. టర్కీ సంస్థలతో భారత్ సంస్థలు, వర్సిటీలు సంబంధాలు తెంచుకుంటున్నాయి. ఈ విధంగా భారత్ ఎఫెక్ట్ కు గురైన వాటిలో సెలెబీ సంస్థ కూడా ఒకటి. ఇది భారత్ విమానాశ్రయాల్లో గ్రౌండ్ హ్యాండ్లింగ్ సేవలు అందిస్తుంది.



# కాంగ్రెస్ సర్కారు... కమీషన్ సర్కారు

- ఫైళ్ల క్లియరెన్స్ కు మంత్రులు కమీషన్లు తీసుకుంటారన్న కొండా సురేఖ!
- కాంగ్రెస్ సర్కారు కమీషన్ సర్కారుగా మారిందన్న కేటీఆర్
- ఆ మంత్రులు పేర్లు బయటపెట్టాలంటూ డిమాండ్
- మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్,మే16,(నిజం చెపుతాం) తెలంగాణలో మంత్రులు కమీషన్లు తీసుకోకుండా ఏ పనీ చేయడం లేదంటూ మంత్రి కొండా సురేఖ చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో, కనీసం ఇప్పటికైనా కొన్ని నిజాలు బయటపెట్టినందుకు కొండా సురేఖకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయిందని ఆరోపించారు.

## హైదరాబాద్ సహా తెలంగాణలో నాలుగు రోజుల పాటు వర్షాలు

తెలంగాణ ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు అందించింది. రాష్ట్రవ్యాప్తంగా రాబోయే నాలుగు రోజుల పాటు ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ విభాగం (ఐఎండీ) అంచనా వేసింది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో శుక్ర, శనివారాల్లో కొన్నిచోట్ల భారీ నుంచి అతి భారీ వర్షాలు పడే సూచనలు ఉన్నాయని తెలిపింది.హైదరాబాద్ నగరంతో పాటు పరిసర ప్రాంతాల్లో రానున్న రెండు రోజులు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కురుస్తాయని, గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని ఐఎండీ పేర్కొంది.





# దేశభక్తి నినాదాలతో

## మార్మోగిన విజయవాడ వీధులు

- విజయవాడలో బీజేపీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున తిరంగా ర్యాలీ
- ఆపరేషన్ సిందూర్ విజయవంతం నేపథ్యంలో ర్యాలీ
- ఉగ్రవాదంపై పోరాడే సైన్యానికి సెల్యూట్ అన్న చంద్రబాబు
- దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమన్న పవన్ కల్యాణ్

విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం స్కీంకు సిబిల్ స్కోర్ అక్కర్లేదు

## - కాంగ్రెస్ పార్టీ మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్



సంస్థాన్ నారాయణపురం,మే16 (నిజం చెపుతాం):రాజీవ్ యువ వికాసం పథకం కు సిబిల్ స్కోర్ అక్కర్లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు,సంస్థాన్ నారాయణపురం మండలం మాజీ జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.శుక్రవారం నాడు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకం కు సిబిల్ స్కోర్ అవసరం లేదని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారని తెలియజేశారు.అర్హులైన వారందరికీ పథకం వర్తిస్తుందని సామాజిక మాధ్యమాల్లో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని స్పష్టం చేశారు.ఈ పథకం జూన్ మాసం నుండి అర్హులకు అందుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు,పాల్గొన్నారు.

# మహమ్మద్ కాజా ను పరామర్శించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

వలిగొండ మే 16 (నిజం చెపుతాం)మండల పరిధిలోని రెడ్లరేపాక గ్రామానికి చెందిన మహమ్మద్ కాజా అనారోగ్య కారణాలవల్ల అత్యవసర చికిత్స నిమిత్తం గత 15 రోజుల క్రితం నాగోల్ సుప్రజా హాస్పిటల్ లో చేరడం జరిగింది. అతనికి సర్జరీ జరిగిన విషయం తెలిసిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య శుక్రవారం పరామర్శించి ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. సుప్రజా హాస్పిటల్ ఎండి విజయ్ గౌడ్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద లావణ్య శంకర్ గౌడ్, గోదా రాహుల్ గౌడ్, తదితరులు ఆయన వెంటవున్నారు.



# అంగన్వాడి కేంద్రంలో పిల్లకు ఆరోగ్య పరీక్షలు





యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో 16(నిజం చెపుతాం)భువనగిరి పట్టణ కేంద్రంలోని హుస్సేనాబాద్ అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం చిన్నారులకు ఆర్బిఎస్కే వైద్య నిపుణుల చేత కంటి,మానసిక శారీరక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.రాష్ట్రీయ బాల ఆరోగ్య సంస్థలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు, వైద్యులు డాక్టర్ పాండు, పిల్లల మానసిక శారీరక ఆరోగ్యాన్ని కంటి వైద్య నిపుణులు గాయత్రి చిన్నారులకు నేత్ర సంబంధ సమస్యలు ఉన్నాయా అని పరీక్షలు చేశారు. సమస్యలు ఉన్న పిల్లలను గుర్తించి సంబంధిత మందులు అందించారు.ఈ కార్యక్రమంలో ఆర్బిఎస్కే ఫార్మసీ ఆఫీసర్ నిర్మల, ఏఎన్ఎం అమల, సిడిపిఓ శైలజ, సూపర్వైజర్ పద్మా,స్థానిక అంగన్వాడి టీచర్ పి.భువనేశ్వరి ఆయా జయమ్మ, ఆరోగ్య కార్యకర్త,తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# తంగడపల్లి లో “రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు” కార్యక్రమం





చౌటుప్పల్,మే16 (నిజం చెపుతాం): చౌటుప్పల్ మండలం తంగడపల్లి గ్రామంలోని వార్డ్ ఆఫీస్ వద్ద మండల వ్యవసాయ అధికారి ముత్యాల నాగరాజు అధ్యక్షతన రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని ప్రొఫెసర్. జయశంకర్ వ్యవసాయ విశ్వ విద్యాలయం గౌరవ డైరెక్టరేట్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ బలరాం హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరిలో పత్తి పంటలలో తగిన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు.రసాయన ఎరువులను కొనుగోలు చేసిన తర్వాత రసీదులను జాగ్రత్తగా భద్రపరుచుకోవాలన్నారు.అలాగే రైతులు మండల వ్యవసాయ అధికారుల యొక్క సలహాలను సూచనలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శాస్త్రవేత్తలు డా.కృష్ణ మాట్లాడుతూ వరిలో నూతన వంగడాలను వాడాలని అందులో కెఎన్ఎం1638, ఆర్ఎన్ఆర్-15048 మరియు 4 నెలల వంటకాలం కలిగిన రకాలను వాడాలని సూచించారు.వరికి యూరియాను మూడు దఫాలుగా వేయాలని,పత్తిలో నాలుగు దఫాలుగా వేయాలని సూచించారు. శాస్త్రవేత్త డా.స్పందన మాట్లాడుతూ వరిలో సాగునీటిని అవసరం మేరకే వాడాలని,పిలక దశ వరకు ఆరుతడిగా నీటిని ఇవ్వడం వల్ల ఎక్కువ పిలకలు వచ్చి దుబ్బు ఎక్కువగా వచ్చి దిగుబడి కూడా అధికంగా వస్తుందని తెలిపారు. వీలైనంతగా పంట మార్పిడి చేసుకోవాలని,శాస్త్రవేత్తలు వ్యవసాయంలో చేపట్టవలసిన సస్యరక్షణ చర్యల గురించి తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు ఆర్జించే పద్ధతుల మరియు తక్కువ యూరియా వాడి సాగు ఖర్చు తగ్గించుట అవసరం మేరకు రసాయనాలను వినియోగించడం ఎరువులు,పురుగు మందులు కొన్నపుడు వాటి రసీదులను పంట కాలం పూర్తి అయ్యేవరకు భద్రపరిచుకోవటం, సాగునీటిని ఆదా చేసే మార్గాలను మరియు పంట మార్పిడి,చెట్లను పెంచుట,వరి పత్తి మరియు కంది పంటలలో తీసుకోవలసిన సస్య రక్షణ గురించి,మేలైన విత్తన వంగడాల గురించి పూర్తి సమాచారాన్ని రైతులకు వివరించారు.అనంతరం చౌటుప్పల్ ఏఎంసీ చైర్మన్ ఉప్పు వెంకటయ్య మాట్లాడుతూ సీజనకు ముందే మహొత్తరమైన మంచి కార్యక్రమాన్ని చేపట్టడం చాలా మంచి పరిణామన్నారు.శాస్త్రవేత్తలే రైతుల దగ్గరికి వచ్చి చేసే ఇటువంటి ప్రోగ్రాం రైతులకు బాగా ఉపయోగపడుతుంది.గతంలో తంగేడు,జిల్లేడు ఆకులను వేసి కలియదున్ని భూసారాన్ని కాపాడుకునేవారు.ఇప్పటి పరిస్థితులుకు అనుగుణంగా జీలుగా,జనుము,వంటి పచ్చిరొట్ట ఎరువులని ముందే కలియదున్ని భూసారాన్ని కాపాడాలని సూచించారు.కలుపు మందులకు బదులుగా కలుపు తీస్తేనే రైతులకు బాగా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు మరియు వ్యవసాయ విస్తరణ అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# బూరుగడ్డ దేవాలయంలోగోమాత పూజ

హుజూర్ నగర్ మే 16 నిజం చెపుతాం న్యూస్ శ్రీ ఆది వరాహ లక్ష్మి నరసింహ వేణుగోపాల స్వామి దివ్య క్షేత్రము బూరుగడ్డ లో ప్రతి శుక్రవారం గోపూజ కార్యక్రమం జరుగును, శుక్రవారం సందర్భంగాలి ఉదయం 10 గంటలకు గోపూజ కార్యక్రమం జరిగినది, ఈరోజు గోపూజ కు సహకరించిన భక్తులు:- ములుగు భాస్కర్ ధర్మపత్ని వీణా దంపతులు యు ఎస్ ఏ వాస్తవ్యులు ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మెన్ యరగాని గురవయ్య, ధర్మకర్తలు:- గంధం అంజయ్య, తిపురిశెట్టి హరీష్, మేరీగా కవిత, వేముల నరసింహారావు, కోల కృష్ణ ప్రసాద్, పెనుబెల్లి హనుమంతరావు, ఆలయ అర్చకులు హరీష్ కుమారా చార్యులు, ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎంపీ లక్ష్మణరావు, మరియు శాగంరెడ్డి శంభిరెడ్డి. శ్రీనివాస్. గోవిందరెడ్డి. దొంతగాని నాగరాజు. అనసూర్యమ్మ. లక్ష్మి. విజయ. ఆలయ సిబ్బంది, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు,



# అంగనివాడి రిటైర్డ్ టీచర్, స్వర్గీయ గువ్వల సీతమ్మ, కు ఘనంగా నివాళులు

హుజూర్ నగర్ మే 16 నిజం చెపుతాం న్యూస్ యరగాని నాగన్నహుజూర్నగర్ మండలం బూరుగడ్డ గ్రామంలో గత ఎన్నో సంవత్సరాలు అంగన్వాడీ టీచర్ గా పనిచేసి ఇటీవలనే రిటైర్డ్ అయిన గువ్వల సీతమ్మ గారు అకస్మాత్తుగా నిన్న స్వర్గస్తులైనారు, బూరుగడ్డలో వారి పార్థివ దేహం పై పూలమాలతో నివాళు లర్పించిన, రాష్ట్ర ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి ఎరగాని నాగన్న గౌడ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గువ్వల సీతమ్మ అకాల మరణం పట్ల చింతిస్తూ వారి ఆత్మకు భగవంతుడు శాంతి చేకూర్చాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేసినారు, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీనివాస్, ఐఎన్టీయూసీ నియోజకవర్గ అధ్యక్షులు బెల్లంకొండ గురవయ్య, పిట్టల నాగేశ్వరరావు, గువ్వల ఆంజనేయులు,పిట్టల నాగరాజుహనుమంతు తదితరులు నివాళులర్పించినారు



# సమ్మె తేదీ మాత్రమే వాయిదా...

హుజూర్ నగర్ మే 16 నిజం చెపుతాం న్యూస్ కార్మికుల పోరాటం కాదు టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి.బిజెపి 10 సంవత్సరాల పాలన కాలంలో(16,35,000) 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు కార్పొరేట్లకు సంస్థలకు పన్ను మాఫీ రూపంలో లబ్ధి చేకూర్చారని, ప్రభుత్వ విద్య వైద్యం గ్రామీణ ఉపాధి హామీ ఐసిడిఎస్ పథకాల వార్షిక బడ్జెట్లలో కోతలు పెట్టడం జరిగిందని టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి విమర్శించినారు.హుజూర్నగర్ లో రైస్ మిల్లర్ అసోసియేషన్ అధ్యక్షులు పోలిశెట్టి లక్ష్మీ నరసింహారావుకి వర్తక సంఘం అసోసియేషన్ అధ్యక్షులు అయ్యప్ప కి సమ్మె నోటీస్ లను ఇచ్చిన అనంతరం కార్మికులతో రోషపతి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని అవి ఇవ్వకుండా మరిచిపోయి ప్రజల ఆస్తిగా ఉన్న రైల్వే రోడ్డు ఎయిర్లైన్స్ రోడ్డు మార్గం బిఎస్ఎన్ఎల్ తదితర మౌలిక రంగాలు ప్రవేట్ పరం చేస్తూ నేషనల్ ఎస్సెట్ మానిటైజేషన్ పైప్ లైన్ పేరుతో లక్షల ఎకరాల భూములను కార్పొరేట్ కంపెనీలకు కారుచౌకగా కట్టబెడుతున్నారు, మైన్స్ డెవలప్మెంట్ అండ్ ఆపరేటింగ్ పేరుతో ప్రైవేట్ కార్పొరేట్లకు భాగస్వామ్ కల్పిత దేశ భద్రత కూడా ప్రమాదం తీస్తున్నారని ఇన్సూరెన్స్ రంగాల్లో 100% విదేశీ ప్రత్యక్ష పెట్టుబడును అనుమతించారు పోస్టల్ శాఖ కార్పొరేట్ లాజిస్టిక్ సంస్థగా మార్చేశారు పర్యావరణ పేరున విద్యుత్ బస్సులు తెచ్చి కార్పొరేట్లకు కట్టబెడుతూ ప్రభుత్వ రంగ ఆర్టీసీ బస్సులను బలహీనం చేస్తున్నారని విమర్శించినారు అందుకే జాతీయ కార్మిక సంఘాలన్నీ మే 20 సమ్మె చేయాలని నిర్ణయించగా భారత్ పాకిస్తాన్ మధ్య ఘర్షణల నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని, జులై 9న సమ్మె ఉంటుందని రైస్ మిల్ డ్రైవర్లు హమాలీలు కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు రైస్ మిల్ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు వాగుండె పోయిన ఎంకన్న యాదవ్ దిన కూలీల యూనియన్ అధ్యక్షులు కార్యదర్శి స్వరూప సుకన్య కోటమ్మ రామయ్య తదితరులు పాల్గొన్నారు



# జాతీయ బీసీ సంక్షేమ సంఘం 18వ వార్డు ఇన్చార్జి నియామకం

హుజూర్ నగర్ మే 16 నిజం చెపుతాం న్యూస్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో హుజూర్నగర్ పట్టణంలోని 18 వ వార్డు ఇన్చార్జిగా ఎం యుగంధర్ చారి ని నియమిస్తూ జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజూర్నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దూళిపాల శ్రీనివాసరావు శుక్రవారం పట్టణంలోని పీర్ల కొట్టం సెంటర్లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ బీసీ సంక్షేమ సంఘాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా బలోపేతం చేసే కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 28 వార్డులలో ఇన్చార్జి నియమిస్తున్నట్లు ఆయన తెలిపారు. వార్డుల వారిగా నిర్మాణ చేపడుతున్నట్లు తద్వారా బలమైనటువంటి నాయకత్వాన్ని ఏర్పాటు చేయాలని లక్ష్యంతో ముందుకు కొనసాగుతున్నట్లు ఆయన తెలిపారు. బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై కింది స్థాయి నుండి నాయకత్వానికి వివరిస్తూ ప్రభుత్వపరంగా అందవలసిన పథకాలను సాధించే దిశగా ఉద్యమం ముందు కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హుజూర్నగర్ పట్టణ అధ్యక్షులు బొడ్డు గోవిందరావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గూడెపు దీప, పట్టణ ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి, గోపాలపురం గ్రామ అధ్యక్షులు కాలువ వెంకటేశ్వరరావు, కుక్కునూరి శ్రీనివాస్ శెట్టి శ్రీనివాస్, కర్నే కృష్ణ, కొట్టు శేఖర్, రుద్రోజు శ్రీనివాస చారి, అన్నదానం గోపి తదితరులు



# అబ్బిరెడ్డిగూడెం రామాలయంలో 15వ వార్షికోత్సవ ఉత్సవాలు

గరిడేపల్లి మే 16 (నిజం చెపుతాం)సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం అబ్బిరెడ్డి గూడెం గ్రామంలో 15వ వార్షికోత్సవాల్లో మొదటి ఘట్టం ప్రారంభమైంది. శుక్రవారం రోజు ప్రారంభమైన కార్యక్రమాల్లో ఆలయ గోపురంపై ప్రధాన కలశం ఊరేగింపును అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ఊరేగింపు కార్యక్రమంలో కలశం ఊరేగింపు లో గ్రామంలోని పురావీధుల్లో ప్రతి ఇంటి ముందుకు వచ్చినప్పుడు భక్తులు నీళ్లు ఆరపోసి కలశానికి స్వాగతం పలికారు. తదుపరి ఘట్టం శనివారం రోజు ప్రాతః కాలంలో నాభిశిల (బొడ్రాయి) కు జలాభిషేకం నిర్వహించడం జరుగుతుంది. అనంతరం ఆలయ గోపురం పై యంత్ర ప్రతిష్టాపన కలశ ప్రతిష్టాపన నిర్వహించడం జరుగుతుంది. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని రామాలయ ఉత్సవ కమిటీ వారు తెలిపారు.





# ఫౌండేషన్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు

గరిడేపల్లి మే 16 (నిజం చెపుతాం)జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ద్వారా గత కొన్ని సంవత్సరాలుగా గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు. అమలు చేయడం జరుగుతుందని జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ కార్యదర్శి జోగు అరవింద్ రెడ్డి తెలిపారు. బతుకమ్మ సంబరాలు సమయంలో బతుకమ్మలను నీటిలో వదిలే సందర్భంగాల మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని. మహిళల కొరకు చెరువులో దిగేందుకు జోగు పిచ్చిరెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.1,20,000 తో మెట్లు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. గతంలో కూడా గ్రామంలో మౌలిక వసతులు కల్పించినట్లు ఆయన తెలిపారు. ముందు, ముందు కూడా గ్రామంలో పలు కార్యక్రమాలు అమలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.



# పరిశుభ్రత తోనే డెంగ్యూను అరికట్టవచ్చు శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

శేరిలింగంపల్లి, మే 16 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) :- డెంగ్యూ ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి..కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవంలో భాగంగా శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన ర్యాలీని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ హేమంత్ బోర్కడేతో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ జెండా ఊపి ప్రారంభించారు. డెంగ్యూ నివారణలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని ఇంట్లో, పరిసర ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా చూడాలని సూచించారు. డెంగ్యూపై ప్రతిరోజు ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆశా వర్కర్లు ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించడం తప్పనిసరి అన్నారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డెంగ్యూ కిట్లు అందుబాటులో ఉంచామని ఎలిజా పరీక్ష ద్వారా డెంగ్యూని పూర్తిగా నిర్ధారించేందుకు సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రతి శుక్రవారం డ్రై డే గా





పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏంటమోలజీ ఎస్సీ వెంకటమనికరణ్, ఎఈ తనూజ, సీనియర్ నాయకులు పురం విష్ణువర్ధన్ రెడ్డి, రవి, గోపినగర్ బస్తీ అధ్యక్షులు గోపాల్ యాదవ్, ఏంటమోలజీ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధత కలిగిన నాయకుణ్ణి కోల్పోయిన ఉప్పల్ ప్రజానీకం

**- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి,**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 (నిజం చెపుతాం)నిబద్ధత కలిగిన నాయకుడు తన సోదరుడు ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి ని కోల్పోవడం బాధాకరం అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.శుక్రవారం ప్రశాంత్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ లో చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దివంగత మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి సంతాప సభ లో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు దివంగత నేత బండారి రాజిరెడ్డి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగాలని సూచించారుఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు మరువలేనివి అని ఆయన అన్నారు.తను కూడా తన సోదరుని బాటలో నడుస్తూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ భువనగిరి నియోజకవర్గ ఎంపీ ఇంఛార్జి క్యామ మల్లేష్ కురుమ, చిల్కానగర్ డివిజన్ లోని వివిధ కాలనీల వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు వారి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, చిల్కానగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ సభ్యులు, రాజి రెడ్డి అభిమానులు, మహిళలు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





# ఇనాం భూమి కాజేసే కుట్ర...

మాడ్గుల మే16 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామ రెవెన్యూ శివారులో సర్వేనెంబర్ 368 నుండి 566 వరకు గల 184 ఎకరాల ఇనాం భూములను అడ్డదారిలో కాజేయడానికి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గత రెండు సంవత్సరాల నుండి సకల ప్రయత్నాలు చేస్తున్నట్టు మండలంలో బహిర్గతంగానే చర్చించుకుంటున్నట్లు విశ్వాసనీయ సమాచారం.వివరాల్లోకి వెళితే నాగిళ్ళ రెవిన్యూ శివారులోని ఫిరోజ్ నగర్ గ్రామపంచాయతీ సమీపంలో పలు సర్వే నెంబర్లలో 540 ఎకరాల ఇనాం భూమి ఉండేది ఈ భూమి దొరల ఆధీనంలో ఉందంటూ వాళ్ళు చలామణి అవుతూ గతంలోనే ఫిరోజ్ నగర్ గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులకు పంపిణీ చేసినట్టు వారు చెప్పుకుంటారు.ఈ భూమికి ఆ దొరకు సంబంధం ఏమిటి? ఒకవేళ సంబంధం ఉన్న 540 ఎకరాల ఇనాం భూమికి ఓ దొర కుటుంబ సభ్యులు ఎలా వారసులు అవుతారని వేల కోట్ల మిలియన్ల ప్రశ్న? ఇదిలా ఉంటే దొర నాదేనంటూ రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ అడ్డదారిలో ఉన్న రికార్డులను తీసుకొని పలుమార్లు కోర్టును ఆశ్రయిస్తుంటారు. అదేవిధంగా గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు పొజిషన్లో లేకున్నా రికార్డులు రాయించుకొని వాళ్ళకు ఎలాంటి అధికారికంగా సర్టిఫికెట్లు విడుదల చేయకముందే




హైదరాబాదులోని ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారికి అమ్మే ప్రయత్నంలో ఉన్నట్టు సమాచారం. రియల్ ఎస్టేట్ వ్యాపారి వీళ్ళ తరపున పలు కోర్టులను ఆశ్రయించి వీళ్ళకి అనుకూలంగా కోర్టు తీర్పు తెచ్చే ఎందుకు సకల ప్రయత్నాలు చేస్తుండగా ఓ పక్క దొర ఆ భూములు మావే అని అడ్డుపడుతుండడంతో ఆ భూములకు బ్రేకులు పడుతున్నట్టు తెలుస్తుంది.ఈ భూములకు మేమే వారసులం అంటే మేమే వారసులమని వివాదం జరుగుతుంది.వీటన్నిటికీ కారణం రెవెన్యూ అధికారులే అని మండలంలో చర్చించుకోవడం గమనార్హం.

# భారత త్రివిధ దళాల విజయ ప్రతీక తిరంగా ర్యాలీ

**- బిజెపి సీనియర్ నాయకులుఏనుగు సుదర్శన్ రెడ్డి**

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 (నిజం చెపుతాం)సుందర కశ్మీరాన్ని భరతమాత నొసటన నెత్తుటి సిందూరంగా మార్చిన ఉగ్రవాదాన్ని అంతం చేయాల్సిందేనని 140 కోట్ల గొంతులు ఏకస్వరంతో నినదించిన సమయంలో భారత త్రివిధ దళాల అసమాన ప్రతిభను చాటుతూ ఆపరేషన్ సింధూర్ పేరిట పాకిస్తాన్ ఉగ్ర



మూకల పీచమనిచిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ సైనికులకు మద్దతుగా పార్టీలకు అతీతంగా రేపు సాయంత్రం 5 గంటలకు ట్యాంక్ బండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం నుండి వివేకానంద విగ్రహం వరకు నిర్వహించబోతున్న తిరంగా ర్యాలీని వేలాదిగా తరలి వచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని అన్నారు,

# నల్ల చెరువులో రెడ్డి నర్సిరెడ్డి జ్ఞాపకార్థంగా స్మారక క్రికెట్ పోటీలు

మాడ్గుల (మెట్రో న్యూస్):మాడ్గుల మండలంలోని నల్లచెరువు గ్రామంలో రెడ్డి నర్సిరెడ్డి జ్ఞాపకార్థంగా స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన కుమారులు రెడ్డి పెద్దారెడ్డి,రెడ్డి కృష్ణారెడ్డి,రెడ్డి తిరుపతి రెడ్డిలు శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకుడు రెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహద పడతాయని అన్నారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో బోదాసు వెంకటేష్,తిరుపతి రెడ్డి, భూతరాజు రమేష్,నిట్ట రామాంజనేయులు,లక్ష్మణ్, అనిల్,శేఖర్,వెంకటయ్య, మల్లేష్, పాల్గొన్నారు.



# ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి...

జనగాం జిల్లా మే 16(నిజాం చెప్తాం):అనుమతులేని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేట్ పాఠశాలలు.ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబోయిన మమత భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా ప్రజాసంఘాల కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం జిల్లా అధ్యక్షుడు పొదల లవకుమార్ అధ్యక్షతన జరిగింది.ముఖ్య అతిథి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి మెడబో యినా మమత పాల్గొని మాట్లాడుతూ అనుమతులు లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పాఠశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు రోజురోజుకి ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలు కనీసం అనుమతులుహొహొలేకుండా పుట్టగొడుగుల్లా పుట్టుక వస్తున్నాయని తెలియజేశారు. జిల్లా అధికారికి పర్మిషన్ లేని పాఠశాలలు కళ్లకు కనపడటం లేదా అని ప్రశ్నించారు, లేక కమిషన్లకు కక్కృతి పడే ఆఫీసుకే పరిమితం అయ్యారా అని ప్రశ్నించరు. ఐటిఐ, ఈ టే క్నో, సి బి స్ సి పేరుతో అనుమతి లేకుండా అడ్మిషన్లు చేస్తున్న పరిస్థితి ఉంది . తక్షణమే జిల్లా విద్యాశాఖ అధికారి స్పందించి పర్మిషన్ లేని పాఠశాలను మూసివేయాలని ఎస్ఎఫ్ఐ గా డిమాండ్ చేయడం జరుగుతుంది. అదేవిధంగా ఫీజులు నియంత్రణ చట్టం లేకపోవడం వలన విచ్చలవిడిగా లక్షల అధికారులు ఫీజులు విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్న పరిస్థితి జిల్లాలో నెలకొంది కావున తక్షణమే ఫీజులు నియంత్రణ చట్టం రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని




డిమాండ్ చేశారుహొలేనియెడల రానున్న రోజుల్లో పర్మిషన్ లేని పాఠశాలలపై దాడులు చేస్తామని హెచ్చరించరు.రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల కాక విద్యార్థులు ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందాన్నరు విద్యార్థులకి ఇవ్వడనికి నిధులు లేవు కానీ ప్రజలకు %ఝ% మాత్రం అవసరం లేని అందాల పోటీలకు మాత్రం 200 కోట్లు ఖర్చు పెట్టడం ప్రజా ధనాన్ని వృద చేయడమే అన్నారు.పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దాసగాని సుమా జిల్లా ఉపాధ్యక్షులు మామీదల రమేష్,యాకన్న రాథోడ్,జిల్లా కమిటీ సభ్యులు రాజేష్,తరుణ్,కృష్ణ,జగన్,మానిత్,రమేష్ తదితులు పాల్గొన్నారు.

# సెల్ టవర్ సిగ్నల్స్ లేక ఇబ్బందులు

**- మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు కాట్ల యాదయ్య గౌడ్..**

మాడ్గుల మే 16 (నిజం చెపుతాం):రంగారెడ్డి జిల్లా మాడ్గల మండల కేంద్రములో, పరిసర గ్రామాలలో బియస్ యన్ ఎల్, జియో, వీటితోపాటు వివిధ నెట్వర్క్ సిగ్నల్స్ అందక సెల్ ఫోన్ వినియోగదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కాట్ల యాదయ్య గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు.సెల్ ఫోన్ వాడకం లేనిదే ప్రపంచమే లేదు అనే ఈ రోజుల్లో ప్రైవేటు నెట్వర్క్ లతో పోటీలకు ధీటుగా నడుపుతున్న పోటీ ప్రపంచంలో బిఎస్ఎన్ఎల్ లాంటి ప్రభుత్వ నెట్వర్క్, వినియోగదారులకు నెట్వర్క్ సిగ్నల్స్



అందించాల్సింది పోయి, కేంద్ర ప్రభుత్వం ఆధీనంలో ఉన్న బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ అధికారులు వినియోగదారుల ఇబ్బందులపై నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని ఆయన అన్నారు.ఇదివరకు మండల కేంద్రములో బిఎస్ఎన్ఎల్ కార్యాలయ సిబ్బంది అందుబాటులో ఉండేవారని సమస్యలు విన్నవించేవారమని ప్రస్తుతం ఆ కార్యాలయాన్ని ఎత్తివేశారని అప్పటి నుండి ఇవే సమస్యలు తలెత్తుతున్నాయని అన్నారు.సిగ్నల్స్ సమస్యలు మండలంలో ఎవరికి చెప్పాలనో తెలియక వినియోగదారులు తికమకలో ఉన్నారని తిరిగి కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ ప్రైవేటు నెట్వర్క్ ల ద్వారా కూడా వినియోగదారుల ఇబ్బందులు తీర్చాలని సంబదిత అధికారులను కోరారు.

# దళారీల దోపిడీ నుండి రైతన్నల రెక్కల కష్టాన్ని కాపాడిన ఏనుగు సుదర్శన్ రెడ్డి..

మేడ్చల్ జిల్లా ప్రతినిది ఉప్పల్మే 16 ( నిజం చెపుతాం )శామీర్ పేట మండలం కొల్తూరు లోని వెంకటరమణ రైస్ మిల్లులో రోజుల తరబడి రైతులు పండించిన వరి పంట కొనుగోలు లో జాప్యం చేస్తున్న విషయం తెలియడంతో బాధిత రైతులతో హుటాహుటిన అక్కడికి చేరుకున్న సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూఒకవైపు కల్లాల వద్ద తాలు పేరుతో రెండు నుండి మూడు కిలోల ధాన్యాన్ని తగ్గించి దాన్యం సేకరిస్తూ ఇంకొక వైపు రైస్ మిల్లుల వద్ద కూడా మరల రెండు మూడు కిలోల ధాన్యాన్ని తగ్గించి తూకం వేయడంలో అధికారులు మిల్లర్లు కుమ్మక్కు అయ్యి రైతుల కష్టార్జితాన్ని దోచుకుంటున్నారు అని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన ఆయన,ఈ విధమైన దోపిడీ ఇంకా ఎంతమాత్రం జరగనివ్వము అని లారీల్లో రోజుల తరబడి వేచివున్న ధాన్యాన్ని తక్షణమే ఆన్ లోడ్ చేయాలని



హెచ్చరించారు...ఆఖరికి సుదర్శన్ రెడ్డి గారి హెచ్చరికలకు బెడిసి హుటాహుటిన లారీల్లో ఉన్న ధాన్యాన్ని ఆన్ లోడ్ చేయించడం జరిగింది..ఈ సందర్భంగా రైతులు తమ రెక్కల కష్టం దోపిడీని అడ్డుకొని తమకు న్యాయం జరిగేలా చేసిన సుదర్శన్ రెడ్డి పనితీరుకు హర్షం వ్యక్తం చేశారు

# డబ్బా ప్రభుత్వ పాఠశాల పి.టీ.ఏం. సమావేశం

ఇబ్రహింపట్నం మే 16 (నిజంచెపుతా%శీ%) న్యూస్ జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం డబ్బా ప్రభుత్వ పాఠశాల చే పి. టీ. ఏం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డబ్బా ప్రభుత్వ పాఠశాల లో డబ్బా గ్రామ విద్యార్థులను చేర్పించడం గురించి తెలపడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా ముందస్తు బడి బాట, అంగన్వాడీ పిల్లలను చేర్చుకొనుట, ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతి కార్యదర్శి శ్రీమతి రాంపెల్లి రవళి సభ్యుల సహకారం, డ్వాక్రా మహిళలు, గ్రామ కుల సంఘాల, పెద్ద మనుషుల సహకారం, కోరడమైనది. ప్రభుత్వ డబ్బా పాఠశాల లో అన్ని సౌకర్యాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం లో డబ్బా ప్రభుత్వ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ తనుగుల రమేష్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ శ్రీమతి లింగం పెల్లి లక్ష్మి డబ్బా తాజా మాజీ ఎం. పి టీ. సి. శ్రీమతి %డ%శ్రీ శాంతి



-జీవన్ ఉపాధ్యాయులు శ్రీ అల్లకట్టు సత్యనారాయణ . ఆడెపు నరేష్ అల్లాడి, హరి ప్రసాద్ . బొల్లు శంకర్ .గ్రామ పెద్దలు జనా శంకర్ .అంగన్వాడీ టీచర్ శ్రీమతి గంగామణి తదితరులు పాల్గొన్నారు

# ఉప్పల్ కురుమ భవన కు భూమి పూజ చేసిన ప్రభుత్వ విప్ శ్రీ బీర్ల ఐలయ్య కురుమ...




మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ మే 16 ( నిజం చెబుతాం ) సుమారు 450 సంవత్సరాలు చరిత్ర కలిగిన ఉప్పల్ బీరప్ప గడ్డ బీరప్ప దేవాలయం ఉప్పల్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9. 00 గంటలకు బీరప్ప స్వామి దేవాలయం పక్కన గల స్థలంలో కురుమ భవనంకు భూమి పూజ చేసిన ముఖ్య అతిథులు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కురుమ ప్రభుత్వ విప్, రాష్ట్ర కురుమ సంఘం అధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం కురుమ, క్యామ మల్లేశం కురుమ , ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి , చిలుకనగర్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ , బీదలకు చేయూతగా ఉప్పల్ కురుమ సంఘం గతంలో ఎన్నో కార్యక్రమాలు చేశారు పేద కురుమలకు ఉచిత వివాహ పరిచయ వేదిక ద్వారా పెళ్లిళ్లు జరిపించాము యువకులకు ఉద్యోగమేల ద్వారా ఉద్యోగాలు ఇచ్చాము.కురుమ బస్తిబాట ద్వారా ఎంతో మంది కురుమ ల సమస్యలు పరిష్కారం చేశాము.యువకులకు కంప్యూటర్ లో ఉచిత %ూ ×% శిక్షణ తరగతులను ప్రారంభించాము.కురుమల కులగణను గత 5 సంవత్సరాల క్రితం పూర్తిచేశాము. అదే విధంగా నేటి తరం లో వివాహాలు జరుపుకొనుటకు ఫంక్షన్ హాలు లో ఎక్కువ మొత్తం లో డబ్బులు చెల్లించే స్థోమత లేని నిరుపేద కులస్థులను దృష్టిలో ఉంచుకొని వారికోసం కురుమల సహాయ సహకారాలతో సుమారు 24000 ఎస్ ఎఫ్ టి 3 అంతస్తులు గల అత్యాధునిక హంగులతో 500 మంది సామర్థ్యం గల కురుమ భవనం నిర్మిస్తున్నామని సంఘం నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు గొరిగే రమేష్ కురుమ రాష్ట్ర కార్యదర్శి గొరిగే మల్లేష్ కురుమ ఎన్ ఐ ఎన్ డైరెక్టర్ ఆవుల లక్ష్మయ్య కురుమ డిప్యూటీ కమిషనర్ బండారు హనుమంతు కురుమ డాక్టర్ ఆర్ వీరయ్య కురుమ డాక్టర్ దయ్యాల శ్రీధర్ కురుమ ఇంజనీర్ బుగ్గ పరంధామ కురుమ, చిగుర్ల హమాలీ శ్రీనివాస్ కురుమ, గోపు సదానంద్ కురుమ, జోన్ అధ్యక్షులు రేవు కృష్ణయ్య కురుమ జోన్ ఉపాధ్యక్షులు గొరిగే పెద్ద మల్లేష్ కురుమ జోన్ ప్రధాన కార్యదర్శి చౌదర్పల్లి పర్వతాలు కురుమ బెల్లం గట్టయ్య కురుమ ఉప్పల్ వెలుగుగుట్ట చైర్మన్ జన్ని రఘు కురుమ ఉప్పల్ జోన్ కార్యదర్శి కొండ్ర హనుమంతు కురుమ సోము జంగయ్య కురుమ, ఉప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు చిందం వెంకటేష్ కురుమ కార్యనిర్వాహక అధ్యక్షులు బర్ల కృష్ణ కురుమ ఉపాధ్యక్షులు గొరిగె బాల మహేష్ కురుమ సలహాదారులు గొరిగె ఐలయ్య కురుమ ప్రధాన కార్యదర్శి ఎర్ర శ్రీనివాస్ కురుమ ప్రచార కార్యదర్శి కర్రె శ్రీనివాస్ కురుమ సంయుక్త కార్యదర్శి గొరిగే దేవేందర్ కురుమ కోశాధికారి శాగ పెంటయ్య కురుమ బండారి మంజుల కురుమ సోమ బాలమణి కురుమ బండ సురేష్ కురుమ నర్రి మహేందర్ కురుమ యువత అధ్యక్షులు ముత్యంగారి రాకేష్ కురుమ కురుమ ముత్యంగారి లత కురుమ మోటె నరసింహ కురుమ ప్రొఫెసర్ గవ్వల పోచయ్య కురుమ అసిస్టెంట్ ప్రొఫెసర్ కంకల ఎలేందర్ కురుమ కొల్లు బాల్ రాజు కురుమ ముత్యంగారి రవి కురుమ గొరిగే మహేష్ కురుమ బట్కీరి బీరప్ప కురుమ యువత సలహాదారులు గొరిగే ఐలేష్ కురుమ ముత్యంగారి రాజు కురుమ అధిక సంఖ్యలో కులజులు పాల్గొన్నారు.

## సీపీని కలిసిన నిజామాబాద్ జైలు సూపరింటెండెంట్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16 (నిజం చెపుతాం):– నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో సీపీ సాయి చైతన్యను జిల్లా జైలు సూపరింటెండెంట్ చింతల దశరథం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం పూల మొక్కను అందజేశారు. పోలీస్ కమిషనర్ సాయి చైతన్య జిల్లా జైలు సూపరింటెండెంట్ దశరథాన్ని అభినందించారు.

## నిజామాబాద్ జిల్లా సెంట్రల్ జైలు సూపరింటెండెంట్ గా దశరథం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16 (నిజం చెపుతాం):– నిజామాబాద్ జిల్లా సెంట్రల్ జైలు సూపరిండెంట్గా ధశరథం గురువారం బాధ్యతలు స్వీకరించారు. సంగారెడ్డి సబ్ జైలుతో పాటు సిద్దిపేట్ జైలు సూపరిండెంట్గా పని చేశారు. 2025లో జైలర్ నుంచి సూపరిండెంట్గా పదోన్నతి లభించింది. బదిలీలో భాగంగా నిజామాబాద్లోని సారంగపూర్ జైలుకు బదిలీపై వచ్చారు. 1992లో డిప్యూటీ జైలర్, 2008లో జైలర్, 2014లో డిప్యూటీ జైలర్గా పని చేశారు. ఇప్పుడు జిల్లా సెంట్రల్ జైలు సూపరిండెంట్గా ఉన్నారు.

## మృతి చెందిన ఏవో ఘటనపై విచారణకు ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16 (నిజం చెపుతాం):–మృతి చెందిన ఉద్యోగికి సంబంధించిన ఫ్యామిలీ బెనిఫిట్స్ ఇచ్చే విషయంలో ఇబ్బందులు పెడుతున్నారనే ఆరోపణలపై నిజామాబాద్ రూరల్ వ్యవసాయశాఖ అధికారిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ విచారణకు ఆదేశించింది. విచారణ అధికారులుగా సింగారెడ్డి, శివాజీ పాటిల్ ను హైదరాబాద్ నుంచి నియమించింది. వీరు శుక్రవారం జిల్లాకు వచ్చి బాధిత కుటుంబాన్ని, అలాగే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారిని విచారించనున్నారు. ఇటు టీజీవో ఆధ్వర్యంలో కలెక్టర్, డీఏవో కు వేర్వేరుగా వినతిపత్రణాలు అందజేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

## డ్రైనేజీలను శుభ్రం చేయాలి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16 (నిజం చెపుతాం):– డ్రెయినేజీలతో పాటు డీ–54కెనాల్ ను ఎప్పటికప్పుడూ శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులకు నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ సూచించారు. నిజామాబాద్ నగరంలోని పలు ప్రాంతాలను శుక్రవారం ఆయన సందర్శించారు. వచ్చే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులను ఆయన ఆదేశించారు. పరిస్థితిని ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని శానిటరీ ఇన్ స్పెక్టర్లను ఆదేశించారు. ఏఎంసీ జయకుమార్, తదితరులున్నారు.

## గాండ్ల సంఘంకు అండగా ఉంటా



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, మే 16 (నిజం చెపుతాం):– నిజామాబాద్ నగరంలోని గాండ్ల పట్టణ సంఘం అభివృద్ధికి తనవంతుగా ఎల్లప్పుడూ కృషి చేస్తానని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పేర్కొన్నారు. గురువారం నగరంలోని సిర్నాపల్లిగడిలో గాండ్ల పట్టణ సంఘం రెండో అంతస్తును నుడా చైర్మన్ కేశ వేణు, సంఘం సభ్యులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందూరు గాండ్ల పట్టణ సంఘం రాష్ట్రంలో ఆదర్శంగా నిలవాలని, సభ్యులు ఐకమత్యంతో అంచెలంచెలుగా ఎదగడం అభినందనీయమన్నారు.

# బోనకల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆకస్మికంగా తనిఖీ





### - జాతీయ డెంగీ నివారణ కార్యక్రమం నకు జిల్లా వైద్యాధికారి హాజరు

బోనకల్, మే 16. నిజం చెపుతాం:జిల్లా వైద్యాధికారి డాక్టర్ బానోత్ కళావతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, బోనకల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మండల కేంద్రంలో"జాతీయ డెంగీ నివారణ " కార్యక్రమంలో కళావతి హాజరు అయ్యి ర్యాలీ లో పాల్గొన్నారు. కానీ మాట్లాడుతూ డెంగీ వ్యాధి పై అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచన చేశారు

పంచాయతీ రాజ్ సిబ్బంది కోఆర్డినేషన్ తో డెంగీ కేసులు రాకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ప్రతి మంగళవారం శుక్రవారం డ్రై డే గా పాటించి దోమలు పుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని చెప్పారు డ్రై డే లో భాగం గా నీరు నిల్వ ఉండుటకు ఆస్కారం ఉన్న పాత్రలు, కూలర్ లు, పూల కుండీలు వంటివి తరుచుగా శుభ్రపరచుకోవాలి అని సూచించారుఅనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బోనకల్ నందు ఐ ఎల్ ఆర్ రూం, లేబర్ రూం వార్డ్స్ ను పరిశీలించారు. నార్మల్ డెలివరీ లు ఇంప్రూవ్ చేయమని కోరారు.

గత కొన్ని రోజులుగా ఆర్ ఎం పి పై వస్తున్న వార్తలకు స్పందన గా వైద్యుని మెడికల్ షాపు ప్రాక్టీస్ చేస్తున్న గది నీ పరిశీలించి, క్లినిక్ రూం ను సీజ్ చేయటం జరిగింది. మెడికల్ షాప్ నందు సర్టిఫికెట్ ను పరిశీలించి, నిబంధనల ప్రకారం డ్రగ్ ఇన్స్పెక్టర్ కి తెలియజేసి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు,

ఆర్.ఎం.పి లు కేవలం ప్రాథమిక చికిత్స ను మాత్రమే అందించాలి అని, నిబంధనలకు విరుద్ధంగా వెళ్లి ప్రజలకు హాని కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలి అని తెలియజేశారు

ఈ కార్యక్రమంలోడాక్టర్ స్రవంతి– బోనకల్ వైద్యాధికారి.సాంబశివరెడ్డి –డిస్టిక్ మెడికల్ ఆఫీసర్

హెల్త్ సూపర్వైజర్ లు దానయ్య , స్వర్ణ మర్త.

నర్సింగ్ ఆఫీసర్లు – ఉదయ శ్రీ, అనుష.

ఫార్మసీ ఆఫీసర్ – రాధ లత

ఏఎన్ఎంలు – సరస్వతి, సరోజ, కృష్ణ వేణి.

ఎల్.టి – యాకూబ్, నాగరాజు,

ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు

# అనారోగ్యంతో బాధపడుతున్న వారికి వసుధ చేయూత



భద్రాచలం మే 16: (నిజం చెబుతాంన్యూస్)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:అనారోగ్యంతో బాధపడుతున్న భద్రాచలం కు చెందిన ఇరువురు మహిళలకు వసుధ ఫౌండేషన్ ఆర్థిక చేయూతను అందించింది. అలవాల విజయ,ఎస్ మమత లకు వసుధ ఫౌండేషన్ రూ పదివేల చొప్పున ఆర్థిక సహాయాన్ని భద్రాద్రి దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా శుక్రవారం అందజేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న వారు ఇరువురు తమకు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ను ఆశ్రయించగా సానుకూలంగా స్పందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు ఆర్థిక సహాయం అందించాలని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు కు సూచించారు.ఈ క్రమంలో విజయ,మమతలకు దేవస్థానం ఈవో ఎల్ రమాదేవి చేతుల మీదుగా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఈవో రమాదేవి మాట్లాడుతూ మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని నిరుపేదలకు విద్యా వైద్య అవసరాల కోసం వసుధ ఫౌండేషన్ అందిస్తున్న చేయూత ప్రశంసనీయమన్నారు. భవిష్యత్తులో సైతం వసుధ సేవలు ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వసుధ ఫౌండేషన్ ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ వేగేశ్న శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# గోవిందాపురం ఏ గ్రామంలో విజయవంతమైన భూభారతి రెవిన్యూ సదస్సు



బోనకల్, మే 16. నిజం చెపుతాం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన భూభారతి రెవెన్యూ సదస్సు శుక్రవారం గోవిందాపురం ఏ గ్రామంలో జరిగింది.ఈ కార్యక్రమంలో గత పది సంవత్సరాలుగా పరిష్కారం కాకుండా ఉన్న భూ సమస్యల మీద వినతిపత్రంలను స్వీకరించినారు. భూ సమస్యల పరిష్కారానికి అధికారులు అర్జీలు స్వీకరించటంతో, ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్న భూ సమస్యలకు ఒక చక్కటి పరిష్కారం లభించిందని గ్రామంలోని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బోనకల్ ఎమ్మార్వో పున్నం చందర్ , ఆర్ ఐ మైథిలి, ఆర్ ఐ వన్ నవీన్ ,రెవిన్యూ అధికారులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భాగం పాపారావు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ భాగం శ్రీనివాసరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు గండమాల రాయప్ప, మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ రంజాన్, తెలుగుదేశం పార్టీ నాయకులు భాగం రమేష్ ,మాజీ సర్పంచ్ మేడేపల్లి కోటేశ్వరరావు మొదలగు వారు పాల్గొన్నారు. పంచాయతీ వర్కర్లు దారా సురేష్ రాములు తదితరులు పాల్గొన్నారు

# బందరులో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ



మచిలీపట్నం, మే 16,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరో.జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధ్వర్యంలో డెంగ్యూ వ్యాధిపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ ర్యాలీనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని డాక్టర్ శర్మిష్ఠ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డెంగ్యూ వ్యాధిపై ప్రజలకు అవగాహన వుండాలని అన్నారు.దోమల నియత్రణా పద్ధతుల ద్వారా ఈ వ్యాధిని నియంత్రించ వచ్చునని చెప్పారు.డెంగ్యూ వైరస్ వల్ల వస్తుందని,ఇది మనిషి,మనిషి నుండి కూడా ఎడిన్ ఈజిప్ట్ దోమల ద్వారా వ్యాపిస్తుంది తెలిపారు.టైగర్ దోమ ద్వారా వ్యాపిస్తుందనీ,ఇదికూడా పగటి పూట మాత్రమే కుడుతుందని వివరించారు.ప్రధానంగా నీటి నిల్వలు వున్న చోట ఈ దోమలు వేగంగా వ్యాపిస్తాయని ,చిన్న పిల్లలు,గర్భిణీ మహిళలు,దీర్ఘ కాల వ్యాధి ఉన్న వారికి ఇది ప్రమాద కరమని ఆందోళన వ్యక్తం చేసారు.వర్షా కాలంలో వ్యక్తిగత పరి శుభ్రతతో పాటు ,పరిసరాలను సైతం అదేస్థాయిలో పరిశుభ్రంగా ఉంచుకోవాలి సూచించారు.ఈ వ్యాధి సోకినప్పుడు తీవ్ర జ్వరం,వొళ్ళు నొప్పులు,శరీరంపై ఎర్రటి దద్దుర్లు ,తలనొప్పి వంటివి కనిపిస్తాయని అన్నారు.వీటిలో ఏవి కనిపించినా దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలకు రోగులను తీసుకు రావాలని కోరారు.భయపడాల్సిన పనిలేదని,సకాలంలో చికిత్స చేస్తే వెంటనే తగ్గి పోతుందని తెలిపారు.కాగా ఈ కార్యక్రమంలో సిబ్బంది భట్రాజు సూరిబాబు,ఆశా కార్యకర్తలు,ఆరోగ్య కార్యకర్తలు,ఆరోగ్యశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# దేశభక్తి చాటి చెప్పిన తిరంగా యాత్ర






మచిలీపట్నం, మే 16,నిజం న్యూస్, కృష్ణా జిల్లా బ్యూరోకృష్ణా జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నంలో కూటమి ఆద్వర్యంలో నిర్వహించిన తిరంగా యాత్ర దేశభక్తిని చాటి చెప్పింది.పాకిస్థాన్ కు గట్టి బుద్ధి చెప్పిన భారత ఆర్మీకి మద్దతుగా కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు.భారత్ మాతాకి జై అంటూ పెద్ద పెట్టున వినాదాలు చేశారు.జాతీయ పతాకాలను పెద్ద ఎత్తున చేత బట్టి ర్యాలీలో పాల్గొన్నారు.స్థానిక కోనేరు సెంటర్ నుండి బస్టాండు సెంటర్ వరకు ర్యాలీ ని నిర్వహించారు.ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ కాశ్మీర్లోని ఉగ్రవాదుల తెహల్గాం దాడి అత్యంత పాశవిక మైనదని అన్నారు.మతాన్ని అడిగి పర్యాటకులను క్రూరంగా చంపడం సిగ్గుచేటని విమర్శించారు.భారత మాత అంటే అన్ని వర్గాలకు తల్లి వంటిదని అర్థమని,దేశంలో ఎన్ని మతాలు వున్నా,ఎన్ని కులాలు వున్నా ప్రజలందరూ భారతీయులే నని స్పష్టం చేశారు.ఈ దాడిని యావత్ భారత దేశం తీవ్రంగా ఖండించిందని చెప్పారు.తీవ్రవాదులకు సహకరిస్తున్న పాకిస్థాన్ కు భారత ఆర్మీ గట్టి బుద్ధి చెప్పిందని హర్షం వ్యక్తం చేశారు.ఎన్ని కుతంత్రాలు చేసినా పాకిస్థాన్ మనదేశాన్ని ఏమి చేయలేదని ఎద్దేవా చేశారు.భారత దేశం శక్తి సామర్థ్యాలు ఏమిటో ప్రపంచానికి తెలిసిందని,ఈ ఘనత నిస్సందేహంగా మన ఆర్మీ జవాన్లకు దక్కుతుందని అభినందించారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు రాజా బాబు,బిజెపి నాయకులు పంతం గజేంద్ర,ఘటా సతీష్ కుమార్ నాయుడు,హిమ శేఖర్,తెలుగు దేశం పార్టీ నాయకులు కొనకళ్ళ బల్లయ్య,మహమ్మద్ ఇలియాస్ పాషా, మోటమర్రి బాబా ప్రసాద్,సమతా కీర్తి,పి వి.ఫణి కుమార్,జనసేనా పార్టీ నాయకులు బండి రామకృష్ణ,గెడ్డం రాజు,పలువురు టిడిపి,బిజెపి,జనసేన పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# ఈనెల 19 నుండి ఏపీ ఎప్సెట్ 2025 ప్రవేశ పరీక్షలు

**- ఒక్క నిమిషం ఆలస్యమైనా నో ఛాన్స్**
**- విద్యార్థులు, తల్లిదండ్రులు ఒత్తిడికి గురికావద్దని వినతి**
**- 9వ సారి జెఎన్టియుకే నిర్వహణ...**



కాకినాడ జిల్లాకాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మే 16:ఈనెల 19 నుంచి 27వ తేదీ వరకు ఏపీ ఎప్సెట్ - 2025 ప్రవేశ పరీక్షలను జేఎన్టీయూ కాకినాడ ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా వంటి కళాశాలలో ప్రవేశం నిమిత్తం ప్రవేశ పరీక్షలను నిర్వహించనున్నారు. శుక్రవారం దీనికి సంబంధించి వివరాలను కాకినాడ జేఎన్టీయూలోని వైస్ ఛాన్సర్ చాంబర్లో విలేకరులతో సమావేశాన్ని నిర్వహించి వివరాలను వెల్లడించారు. ముందుగా ఏపీ ఎప్సెట్ - 2025 కన్వీనర్ వివి సుబ్బారావు వివరాలను వెల్లడించారు. ఈ నెల 19, 20 తేదీల్లో వ్యవసాయ ఫార్మా విద్యార్థులకు, 21 నుంచి 27 వరకు ఇంజనీరింగ్ విద్యార్థులకు ఈ పరీక్షలను ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం రెండు గంటలు ఐదు గంటల వరకు రాష్ట్ర వ్యాప్తంగా 145 కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులో రెండు సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలకు మొత్తం 3 లక్షల 62 వేల 418 మందికి పైగా నమోదయ్యారని వారిలో ఇంజనీరింగ్కు 2లక్షల 80 వేల 578 మంది, వ్యవసాయ, ఫార్మసీ రంగాలకు 81 వేల 814 మందితో పాటు రెండు పరీక్షలు హాజరయ్యేవారు 912 మంది నమోదు చేసుకున్నారన్నారు. ఈ పరీక్షలకు సంబంధించి హాల్ టికెట్లను ఈ నెల 12వ తేదీ నుంచి డౌన్లోడ్ అవకాశం కల్పించామని అలాగే హాల్ టికెట్లు వెనుక చిరునామాతో కూడిన క్యూఆర్ కోడ్ని ఏర్పాటు చేశామన్నారు. హాల్ టికెట్లు మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద సీసీటీవీ పర్యవేక్షణ ఉంటుందని హాజరయ్యే అభ్యర్థి పెన్ను మినహా లోనికి ఏమీ తీసుకురావద్దని చెప్పారు. పరీక్ష కేంద్రంలోకి గంటన్నర ముందుగా లోనికి పంపుతామని, నిమిషం దాటిన లోనికి అనుమతించేది లేదంటూ సుబ్బారావు చెప్పారు. ఇప్పటికే వివిధ శాఖలకు చెందిన అధికారులతో పరీక్షలు ఏర్పాట్లపై తగు చర్యలను సూచించామని దీనికి తగు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. తొమ్మిదో సారి జేఎన్టీయూకే ఈ పరీక్షలను నిర్వహిస్తుందని సుబ్బారావు చెప్పారు. ఈనెల 21వ తేదీన వ్యవసాయ ఫార్మసీలు సంబంధించి, 28న ఇంజనీరింగ్ పరీక్ష సంబంధించి ప్రాథమిక లికీలిని విడుదల చేస్తామన్నారు. నకిలీ వెబ్సైట్లకు వెళ్లకుండా జాగ్రత్త వహించాలని కన్వీనర్ సుబ్బారావు సూచించారు. జేఎన్టీయూకే వైస్ ఛాన్సర్ సిఎస్ఆర్కే ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులపై తల్లిదండ్రులు ఒత్తిడి పెంచవద్దని పరీక్ష హాజరైన వారందరికీ వారి ప్రతిభను బట్టి ఆయా కళాశాలలో సీట్లు లభిస్తాయన్నారు. ఆందోళన చెందకుండా పరీక్ష రోజు ముందు రోజు రాత్రి ప్రశాంతంగా నిద్ర పోవాలన్నారు. ప్రస్తుతం ఇంజనీరింగ్ కళాశాలలో ఉన్న సీట్ల సంఖ్య పెరిగిందని అందువల్ల విద్యార్థులందరికీ సీట్ల అందరికీ వస్తాయని వీసీ అన్నారు. జూన్ నెల నుండి జెఎన్టియు ఆధ్వర్యంలో ఓరియంటల్ కోర్సులను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నామని తద్వారా ఇంటర్ తర్వాత విద్యార్థులు ఏ కోర్సులు తీసుకోవాలో అవగాహన చేసేందుకు వీటిని ఏర్పాటు చేస్తున్నట్లు వీసీ ప్రసాద్ చెప్పారు. ఈ సమావేశంలో రెక్టార్ కెవి రమణ, ఓఎస్డి బి కోటేశ్వరరావు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 'కౌడ' నిధుల విడుదలకై ఎమ్మెల్యే నానాజీకి వినతి...



కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు)మే 16:- బిల్డింగ్ ప్లాన్లు, అపార్ట్మెంట్లు, లేఅవుట్లు అనుమతుల్లో లబ్ధిదారులు కాకినాడ డెవలప్మెంట్ అథారిటీకి చెల్లించిన నిధుల్లో సంబంధిత గ్రామపంచాయతీకి రావాల్సిన వాటా నిధుల విడుదలకై కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ కృషి చేయాలని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్ పేర్కొన్నారు. రమణయ్యపేటలో జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆర్థికంగా నిస్సహాయ స్థితిలో ఉన్న పంచాయతీరాజ్ సంస్థలను బలోపేతం చేయడానికి ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ఆ దిశగా ఇతర ప్రభుత్వ శాఖలు కూడా కృషి చేస్తే పంచాయతీలలో కనీస వసతులు కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. గతంలో పట్టణ ప్రణాళిక అభివృద్ధి సంస్థ బిల్డింగ్ ప్లాన్లు, లేఅవుట్లు, అపార్ట్మెంట్లను మంజూరు చేసే సమయంలో పంచాయతీలకు అన్ని రకాల రుసు0లు చెల్లించే వారని అన్నారు .ఆ నిధులతో పంచాయతీలలో రోడ్లు, డ్రైన్లు వంటి కనీస వసతులు చేకూరేవని అన్నారు. తదనంతరం రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేసి పంచాయతీలలో నిర్మితమయ్యే 358 చదరపు మీటర్లు పైబడి ఉన్న ఇంటి ప్లాన్లు, అపార్ట్మెంట్లు, లేఅవుట్లు మంజూరు చేసే అధికారాన్ని వాటికి కట్టబెట్టిందని అన్నారు. దీంతో లబ్ధిదారులు నేరుగా అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ కి సంబంధిత రుసు0లు చెల్లిస్తున్నారని అన్నారు. స్థానిక ప్రభుత్వాలైన పంచాయతీల ప్రమేయం లేకుండానే అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలు వాటిని మంజూరు చేస్తున్నాయని అన్నారు. అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వసూలు చేసిన నిధులలో గ్రామపంచాయతీకి ఇవ్వాల్సిన వాటా నిధులను విడుదల చేయడం లేదని అన్నారు. దీంతో పంచాయతీలలో పారిశుధ్య కార్మికులకు జీతాలు కూడా చెల్లించలేని స్థితి నెలకొందని అన్నారు. మరోవైపు పంచాయతీలలో హేబిటేషన్ పెరగడంతో ప్రజల కనీస అవసరాలు తీర్చలేని దుస్థితి నెలకొంది అని అన్నారు. పంచాయతీలలో ప్రగతి సాధించాలనే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పట్టుదల, తపన గ్రామాల పునర్నిర్మాణానికి దోహదపడేలా పట్టణ అభివృద్ధి సంస్థ నుండి పంచాయతీలకు రావలసిన నిధులను కేటాయించడానికి ఎమ్మెల్యే నానాజీ ప్రత్యేక శ్రద్ధ చూపాలని అడబాల కోరారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి సుబ్బారావు, ప్రసాద్ నాయుడు స్థానికులు పాల్గొన్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం...

కాకినాడ, మే 16 (నిజం ప్రతినిధి): జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయము నందు, మరియు కాకినాడ స్మార్టుసిటీ హాల్ నందు జాతీయ డెంగ్యూ దినోత్సవం నిర్వహించడము మరియు డెంగ్యూ పట్ల అవగాహన కల్పించడము జరిగినది.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్ ఎమ్.బి.బి.ఎస్, డెంగ్యూ నివారణ పై " మూడు పద్ధతులను పాటించండి - డెంగ్యూను ఓడించండి. పరిశీలించండి - శుభ్రం చేయండి -మూతలు పెట్టండి. అనే నినాదాన్ని జిల్లా వ్యాప్తంగా అన్ని పి హెచ్ సి , యు పి హెచ్ సి పరిధిలో వైద్యాధికారుల ద్వారా వివిధ శాఖల మరియు వైద్య సిబ్బంది సమన్వయముతో అవగాహనా కార్యక్రములను ప్రజలను చైతన్య పరిచేలా కార్యక్రమాలు నిర్వహించాలని బ్యానర్ ని ఆవిష్కరించడం జరిగినదిఈ సందర్భాన్ని పురస్కరించుకొని మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. పృధ్వి చరణ్ డెంగ్యూ నిర్ధారణ పరీక్షలు విధిగా చేయించుకొని పూర్తి చికిత్స జరిగేటట్టు భాద్యత వహించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ సందర్భముని పురస్కరించుకొని జిల్లా మలేరియా అధికారి డా. పి. విల్సన్ గారు మాట్లాడుతూ దోమలు వృద్ధిచెందే ఆవాసాలను గుర్తించి తగిన నివారణా చర్యలు చేపట్టాలని మరియు ఫ్రైడే డ్రై డే కార్యకామమును సమర్ధవంతముగా నిర్వహించి దోమ ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టుటకు తగిన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు, నీటి నిల్వలపై జాగ్రత్తలు వహించి, ఫ్రైడే డ్రై డే కార్యక్రమమును నిర్వహించాలని ఆశాలకు మరియు వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జె. నరసింహ నాయక్, జిల్లా మలేరియా అధికారి మరియు ఎఫ్ ఆర్ టి సి మెడికల్ ఆఫీసర్ అయినటువంటి డా.పి. విల్సన్ గారు, మునిసిపల్ హెల్త్ అధికారి డా. పృధ్వి చరణ్ మరియు సబ్ యూనిట్ ఆఫీసర్స్, హెల్త్ సూపెర్వైసర్లు, కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఫైలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలకు నిరసనగా అర్ధనగ్న ప్రదర్శన మట్టి మాఫియాను అడ్డుకున్న తీరతామంటూ హెచ్చరించిన ఎఫ్.కె.పాలెం రైతులు



కాకినాడ జిల్లా పిఠాపురం మండలం ఎఫ్ కే పాలెం నిజం బ్యూరో (రామరాజు )మే16 :-పిఠాపురం మండలం ఎఫ్.కె.పాలెం గ్రామంలో గల పాపిడి దొడ్డి చెరువులో కొందరు ఇటుక బట్టీల వ్యాపారులు అక్రమంగా మట్టిని తరలించకపోయేందుకు ఇప్పటికే సిద్ధపడ్డారని, యంత్రాలను అడ్డుకొని అక్రమ తవ్వకాలను నిలుపుదల చేయించామని స్థానిక రైతులు తెలిపారు. అయినా బట్టి వ్యాపారులు తమ ప్రయత్నాలను నిలుపుదల చేయకపోవడంతో శుక్రవారం పాపిడిదొడ్డి చెరువు వద్ద రైతులు వినూత్న రీతిలో ఆందోళన చేపట్టారు. అర్థనగ్న ప్రదర్శన ద్వారా తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక రైతులు జవ్వాది కృష్ణ మాధవరావు, ముమ్మిడి వెంకన్న బాబు, మలిరెడ్డి పల్లపురాజు, రెడ్డి సత్యనారాయణ, జీను స్వామి, ఎఫ్.కె. పాలెం కందరాడ గ్రామాల సర్పంచులు ముమ్మిడి శేఖర్, సైతన ప్రసాద్ తదితరులు మాట్లాడుతూ తమ వ్యాపార స్వలాభాల కోసం కొందరు ఇటుకుల బట్టి వ్యాపారులు గ్రామంలోని చెరువులో ఉన్న మట్టిని అక్రమంగా తరలించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఒక రైతు పేరుతో అనుమతి తీసుకుని పెద్ద ఎత్తున మట్టిని తరలించేందుకు రెడీ అయ్యారన్నారు. గ్రామానికి చెందిన సుమారు 300 మంది రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికే చెరువు పెద్ద పెద్ద గోతులతో ఉండగా సాగునీరు సక్రమంగా అందడం లేదన్నారు. మళ్ళీ గనుక చెరువులో మట్టి తవ్వకాలు జరిగితే ఏటా రైతులు భారీగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అధికారులు తమ సమస్యను గుర్తించి చెరువులో మట్టి తవ్వకాలను తక్షణమే నిలుపుదల చేయాలని ఈ సందర్భంగా రైతులు డిమాండ్ చేశారు. ఒక మహిళా రైతు పేరుతో అనుమతి తీసుకుని ఆ రైతుకు సంబంధం లేకుండా మట్టి మాఫియా వారు తమ బట్టీలకు మట్టిని తరలించుకొనేందుకు అధికారులను సైతం తమ వైపునకు తిప్పుకున్నారని ఈ సందర్భంగా వారు ఆరోపించారు. రైతుల సమస్యలను కాదని మట్టిని గనుక తరలిస్తే యంత్రాలను అడ్డుకుని తీరతామని ఈ సందర్భంగా తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడి చక్రరావు, వెన్నా అర్జునరావు, కర్రిపోతుల నల్లయ్య, కృష్ణ, మత్య దొంగబ్బాయి, మత్య చిన్నోడు, సామిదాల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# తిరంగా ర్యాలిలో పాల్గొన్న హాసన్ బాద సర్పంచ్ సతీష్ రావు



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)మే 16..నిజం చెపుతాం న్యూస్...రామచంద్రపురం మండలం హాసన్ బాద గ్రామ సర్పంచ్ కాకినాడలో జరిగిన తిరంగా ర్యాలిలో పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ.. ఉగ్రవాదులకు, పాకిస్తాన్ కు ఆపరేషన్ సింధూర్ ద్వారా గుణపాఠం చెప్పిన భారత త్రివిధ దళాలకు, ప్రధాన మంత్రి నరేంద్రమోడీకి సంఘీభావంగా కాకినాడ మెయిన్ రోడ్ టుటౌన్ నుండి మసీద్ సెంటర్ వరకు ఈ తిరంగా యాత్ర జరిపినట్లు తెలిపారు.అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# తొమ్మిది రకాల పాఠశాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కనుమరుగే ఎస్ఎఫ్ఐ




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) మే 16:గత జగన్మోహన్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో గొప్ప మార్పులు తీసుకొస్తున్నామని జీవో నెంబర్ 117 తీసుకొచ్చి ఆరు రకాల పాఠశాలను ప్రవేశపెట్టారు.కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తు చేస్తూ జీవో నెంబర్ 19,20, 21 జీవోలు తీసుకొచ్చి ఆరు రకాల నుండి 9 రకాల పాఠశాలను తీసుకొచ్చింది. ఇట్లాంటి విధానాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలని కనుమరుగు అయ్యి ఆ స్థానంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సహించడమని తక్షణమే జీవోలు రద్దు చేయాలని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇటువంటి విధానాలు తీసుకొచ్చి సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు,పవన్ తీవ్రంగా వ్యతిరేకించారు.నేడు అధికారంలో వచ్చినాక ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం భాగంలో ప్రపంచ బ్యాంక్ ఒప్పందం (సాల్ట్) రాష్ట్రంలో అమలు చేస్తూ 45 వేల ప్రభుత్వ పాఠశాలను 16,000 తగ్గించాలని ఈ ఒప్పందంలో చేసుకున్నారన్నారు. నూతన విద్యా విధానం అనుగుణంగా ఈ ఒప్పందం ఉందన్నారు. గత ప్రభుత్వం ఒకే ఇంగ్లీష్ మీడియం ఉండాలని అంటే ఈ విధానానికి వ్యతిరేకమని గతంలో చెప్పి నేడు అధికారంలో అదేవిధంగా అమలు చేయడం దుర్మార్గమని అన్నారు. పాఠశాలలో మాధ్యమిక మీడియాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా హక్కు చట్టం ప్రకారం గ్రామానికి ఒక పాఠశాల ఐదుగురు టీచర్స్ మౌలిక సదుపాయాలతో కూడుకున్న ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని చెప్తుంది దానికి విరుద్ధంగా నేటి కూటమి ప్రభుత్వం పాఠశాలను ఎలా కుదించాలని ఆలోచన విధానం తీసుకొస్తుందని దీనివల్ల పేద బడుగు బలహీన వర్గానికి విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి తగిన సమయం కేటాయించాలని అన్నారు. విద్యారంగంలో మార్పులు అమలు చేసి ముందు విద్యార్థి సంఘాలు, మేధావులు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాత మార్పులు తీసుకురావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# ఎంపీ సానా సతీష్ బాబు ప్రజాదర్బార్ కి వినతుల వెల్లువ



కాకినాడజిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు )మే16:-కాకినాడ జిల్లా ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు నేడు శుక్రవారం ఐదవ ప్రజాదర్బార్ ను రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు కార్యాలయం వద్ద నిర్వహించారు పెద్దఎత్తున ప్రజలు పాల్గొని తమ సమస్యలను తెలిపారు ఈ రోజు 35 వినతులు స్వీకరించి వాటిలో అప్పటికప్పుడు 3 అర్జీలను అప్పటికప్పుడు పరిష్కరించామని క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ మేకా లక్ష్మణమూర్తి తెలియజేసారు ఈ కార్యక్రమం లో కూటమి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నులుకుర్తి వేంకటేశ్వరరావు, తలాటం హరీష్,చింతపల్లి అర్జున్,ఆనంద్ న్యూటన్, డి ర్ యూ సి సి మెంబెర్ ముత్యాల అనిల్,బండి నరేంద్ర,యాళ్ళ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ జిల్లాలో పారదర్శకంగా పోలీస్ బదిలీలు



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మే 16:- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లా పోలీస్ సిబ్బందికి పారదర్శకంగా బదిలీల ప్రక్రియ కాకినాడ జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ చేపట్టారు.కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం పోలీస్ సిబ్బందికి సాధారణ బదిలీల ప్రక్రియ చేపట్టారు. ఒకే పోలీసు స్టేషన్లో 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న మొత్తం 85 మంది సిబ్బందిలో, 19 మంది ఏఎస్సైలు, 43 మంది హెడ్ కానిస్టేబుళ్లు, 23 మంది కానిస్టేబుళ్లు ఉన్నారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో ఖాళీల వివరాలు జాబితాను ప్రొజెక్టర్ ద్వారా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వెల్లడించారు. సిబ్బంది తమ ఇష్టానికి అనుగుణంగా, ఖాళీలు ఉన్న పోలీస్ స్టేషన్లను ఎంచుకునేలా అవకాశం కల్పించారు. పోలీస్ స్టేషన్ల మధ్య సమతుల్యతను పాటిస్తూ పట్టణాల్లో పని చేస్తున్న సిబ్బందిని రూరల్ స్టేషన్లకు, రూరల్ స్టేషన్లల్లో పని చేస్తున్నవారిని పట్టణ ప్రాంత పోలీస్ స్టేషన్లకు బదిలీ చేశారు భార్యాభర్తలు ప్రభుత్వ ఉద్యోగస్తులుగా ఉన్నవారికి, అనారోగ్య కారణాలతో ఎదురవుతున్న సిబ్బందికి అవసరమైన మినహాయింపులు ఇచ్చి వారు కోరిన ప్రాంతాలకు బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పూర్తిగా నిబంధనల ప్రకారం, పారదర్శకంగా, ఎటువంటి మనోభేదాలు లేకుండా నిర్వహించడంతో సిబ్బంది హర్షాతిరేకాలు వ్యక్తంచేసి, జిల్లా ఎస్పికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిబ్బందితో మాట్లాడుతూ, ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా, ప్రజలతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ, క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని పోలీసు సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎంజెవి భాస్కరరావు, జిల్లా పోలీస్ కార్యాలయ పరిపాలన అధికారి మూర్తి, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆకస్మిక విపత్తుల పై మాక్ డ్రిల్ కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహణ



**- మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపించిన సంబంధిత అధికారులు.**

**- మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చునని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా తెలిపారు.**

కాకినాడ, మే 16 (నిజం ప్రతినిధి): ప్రకృతి వైపరిత్యాలు, అగ్నిప్రమాదాలు, వరదలు వంటి సంక్షోభాలను ఎదుర్కోవడంతోపాటు పరిసర ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తంచేసి అవగాహన కల్పించేందుకు మాక్ డ్రిల్స్ ఉపయోగపడుతుందని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. శుక్రవారం కాకినాడ కలెక్టరేట్ లో అనుకోని విపత్తులు సంభవించినప్పుడు ఎదుర్కొనేందుకు ఉద్యోగులు, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సంబంధిత శాఖలు మాక్ డ్రిల్స్ నిర్వహించారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ జారీచేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా మాక్ డ్రిల్ నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ మాక్ డ్రిల్ నిర్వహణ వల్ల ప్రజల భద్రత, సన్నద్ధతను గణనీయంగా మెరుగుపడుతుందన్నారు. విపత్తు సమయంలో తీసుకోవల్సిన చర్యల గురించి అవగాహన కల్పించి తద్వారా ప్రజలు గంద రగోళానికి గురికాకుండా త్వరగా స్పందించగలరన్నారు. మాక్ డ్రిల్ సమయంలో సురక్షిత ప్రాంతాలకు చేరడం, స్వీయ రక్షణకు టెక్నికల్ ను నేర్చుకోవచ్చున్నారు. ఈ డ్రిల్స్ ద్వారా అత్యవసర సేవలైన అగ్నిమాపకదళం, ఎస్ డి ఆర్ఎఫ్, పోలీసులు, వైద్య బృందాల సమన్వయాన్ని మెరుగుపరుస్తాయన్నారు. ఇది వాస్తవ సంఘటనలో సమర్ధవంతమైన రక్షణ చర్యలకు దోహద పడుతుందన్నారు. మాక్ డ్రిల్స్ ద్వారా భవిష్యత్ లో జరిగే నష్టాన్ని అరికట్టవచ్చునని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు.మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా చూపించిన సంబంధిత అధికారులు.కాకినాడ కలెక్టరేట్ లో నిర్వహించిన మాక్ డ్రిల్స్ నిర్వహణ కార్యక్రమాన్ని కన్నులకు కట్టినట్లుగా సంబంధిత అధికారులు చూపించారు. అగ్నిమాపక సేవలు, ఎస్డిఆర్ఎఫ్, పోలీసులు, వైద్య ఆరోగ్యశాఖ, శిక్షణ పొందిన సిబ్బంది, విద్యుత్ శాఖ, తదితర బహుళ విభాగాలు మాక్ డ్రిల్స్ లో పాల్గొన్నాయి. కలెక్టర్ కార్యాలయంలో సంభవించిన అగ్ని ప్రమాదం ద్వారా ప్రజలను ఏ విధంగా రక్షించాలో కళ్లకు కట్టినట్లు అగ్నిమాపక సిబ్బంది ఎస్డిఆర్ఎఫ్ సిబ్బంది రక్షణ భద్రత కలిగివుండి ప్రమాద ప్రాంతం నుండి వ్యక్తులను రక్షించారు. సహాయక చర్యల్లో మెట్లు, నిచ్చెనలు ద్వారా గాయపడిన వారిని తీసుకువచ్చి తాత్కాలిక వైద్య శిబిరంలో ప్రధమ చికిత్స అందించి వెంటనే అంబులెన్స్ లో ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. జిల్లా అగ్నిమాపక శాఖ ద్వారా వైరు సంభవించినప్పుడు తీసుకోవలసిన సూచనలను తెలియజేసి ప్రజలు ఏ విధంగా బయటపడాలో వారు సూచించారు. అగ్ని ప్రమాద పరిసరాల్లో చిక్కుకున్న వారిని నిచ్చెనల ద్వారా కిందకు తరలించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో సిపిఆర్, అత్యవసర వైద్యం అందించడంపై అవగాహన కల్పించారు. కలెక్టరేట్ పై అంతస్థులో అగ్నిప్రమాదం సంభవించినట్లు క్రియేట్ చేసి మొదలు నిచ్చెన ఆసరాగా భవనంపైకి విపత్తు స్పందన సిబ్బంది చేరుకుని ప్రమాదంలో చిక్కుకున్నా వారిని క్రిందికి తీసుకువచ్చి తక్షణం వైద్య సహాయం అందించేందుకు 108 వాహనాలు ద్వారా ఆసుపత్రికి తరలించడం వంటి అంశాలను అగ్నిమాపక



సిబ్బంది మాక్ డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమాలను అన్నింటిని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా స్వయంగా పర్యవేక్షించారు. కలెక్టరేట్ ఆవరణలో ఉన్న కమాండ్ కంట్రోల్ రూమ్ భవనంలో కొంత భాగం కూలి పోయినట్లు క్రియేట్ చేసి అందులో చిక్కుకున్న వారిని ఏ విధంగా కపాడా లో మాక్ డ్రిల్ ద్వారా కళ్ళకు కట్టినట్లు వివరించారు. భవనం కూలిపోయిన తరువాత అందులో ఎంతమంది చిక్కుకున్నారో కొనుక్కునేందుకు కెమెరాలను వినియోగించి , అందులో చిక్కుకున్న వారిని శబ్దాల ద్వారా గ్రహించి వారిని రక్షించేందుకు గోడను కట్టర్ల ద్వారా కట్ చేసి దాని ద్వారా భవనంలోకి ప్రవేశించి అందులో ఉన్న వారిని స్ట్రక్చర్ ద్వారా బయటకు తరలించి వారు అపస్మారక స్థితిలో ఉన్న వారిని సిపిఆర్ చేసి అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించడం జరిగింది. ప్రమాదం జరిగినప్పుడు ఎస్డిఆర్ఎఫ్ టీం ఏ విధంగా సేఫ్టీ దుస్తులు, సేఫ్టీ ఎక్విప్మెంట్ , సూచనలు తీసుకొని నియమ నిబంధనల ప్రకారం ఈ మాక్ డ్రిల్లు ఆశాంతం ఆకట్టుకునే విధంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జె . వెంకట్రావు,3 వ బెటాలియన్ఎస్ డి ఆర్ ఎఫ్ అసిస్టెంట్ కమాండర్ ఎం. మోహన్ రావు , జిల్లా ఫైర్ ఆఫీసరు పివీఎస్ రాజేష్ , డి ఈ ఓ సి నోడల్ అధికారి, ల్యాండ్ ప్రొటెక్షన్ సెల్ ఏఎస్డి సి డి. భారతి, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి డి. నాగార్జున , డిపిఓ రవికుమార్, కాకినాడ ఆర్డిఓ మల్లిబాబు, అసిస్టెంట్ జిల్లా ఫైర్ ఆఫీసర్ సుబ్బారావు, కలెక్టరేట్ ఏవో రామ్మోహన్ రావు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రకాల పాఠశాలతో ప్రభుత్వ విద్యా సంస్థలు కనుమరుగే ఎస్ఎఫ్ఐ




కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో (రామరాజు) మే 16:గత జగన్మోహన్ ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థల్లో గొప్ప మార్పులు తీసుకొస్తున్నామని జీవో నెంబర్ 117 తీసుకొచ్చి ఆరు రకాల పాఠశాలను ప్రవేశపెట్టారు.కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ 117 రద్దు చేస్తు చేస్తూ జీవో నెంబర్ 19,20, 21 జీవోలు తీసుకొచ్చి ఆరు రకాల నుండి 9 రకాల పాఠశాలను తీసుకొచ్చింది. ఇట్లాంటి విధానాల వల్ల ప్రభుత్వ విద్యాసంస్థలని కనుమరుగు అయ్యి ఆ స్థానంలో ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలకు ప్రోత్సహించడమని తక్షణమే జీవోలు రద్దు చేయాలని రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు అన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత ప్రభుత్వం ఇటువంటి విధానాలు తీసుకొచ్చి సందర్భంలో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు,పవన్ తీవ్రంగా వ్యతిరేకించారు.నేడు అధికారంలో వచ్చినాక ఇదే విధానాన్ని అమలు చేస్తున్నారన్నారు. నూతన విద్యా విధానం భాగంలో ప్రపంచ బ్యాంక్ ఒప్పందం (సాల్ట్) రాష్ట్రంలో అమలు చేస్తూ 45 వేల ప్రభుత్వ పాఠశాలను 16,000 తగ్గించాలని ఈ ఒప్పందంలో చేసుకున్నారన్నారు. నూతన విద్యా విధానం అనుగుణంగా ఈ ఒప్పందం ఉందన్నారు. గత ప్రభుత్వం ఓకే ఇంగ్లీష్ మీడియం ఉండాలని అంటే ఈ విధానానికి వ్యతిరేకమని గతంలో చెప్పి నేడు అధికారంలో అదేవిధంగా అమలు చేయడం దుర్మార్గమని అన్నారు. పాఠశాలలో మాధ్యమిక మీడియాని అమలు చేయాలని డిమాండ్ చేశారు. జాతీయ విద్యా హక్కు చట్టం ప్రకారం గ్రామానికి ఒక పాఠశాల ఐదుగురు టీచర్స్ మౌలిక సదుపాయాలతో కూడుకున్న ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలని చెప్తుంది దానికి విరుద్ధంగా నేటి కూటమి ప్రభుత్వం పాఠశాలను ఎలా కుదించాలని ఆలోచన విధానం తీసుకొస్తుందని దీనివల్ల పేద బడుగు బలహీన వర్గానికి విద్య అందని ద్రాక్షగా మారుతుందని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగానికి తగిన సమయం కేటాయించాలని అన్నారు. విద్యారంగంలో మార్పులు అమలు చేసి ముందు విద్యార్థి సంఘాలు, మేధావులు ఉపాధ్యాయ సంఘాలతో చర్చించిన తర్వాత మార్పులు తీసుకురావాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.

# కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తి...

**- "మాజీమంత్రి బొత్స"**

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో (రామరాజు)మే 16:కూటమి ప్రభుత్వ పాలనపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని వైసీపీ పక్ష శాసనమండలి ప్రతిపక్ష నేత, మాజీమంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. ఉభయగోదావరి జిల్లాల వైసీపీ పార్టీ సమన్వయ సమీక్షా సమావేశం శుక్రవారం కాకినాడలో జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉభయగోదావరి జిల్లాలను గత వైసీపీ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం 5జిల్లాలుగా విభజించడం జరిగిందన్నారు. 5జిల్లాల పార్టీ బాధ్యులు, ముఖ్యులతో సమావేశం జరిగిందన్నారు.గ్రామ, మండల,డివిజన్ స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు.పార్టీ బలోపేతానికి చర్యలు తీసుకుంటామని, జూన్ 1నుండి 10వరకూ సమీక్ష సమావేశాలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు.రాబోయే 50రోజుల్లో పార్టీ సంస్థాగత సమావేశాలు జరపాలని,గత ప్రభుత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామన్నారు. ప్రజా సమస్యలపై నిరసనలు, వినతిపత్రాలు ఇవ్వాలని నిర్ణయించామన్నారు. ధాన్యం కొనుగోలుపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రైతులు తీవ్రంగా నష్టపోయారని విమర్శించారు. స్థానిక నాయకత్వాల ఆధ్వర్యంలో రైతాంగానికి అండగా నిరసనలు చేపడతామని అన్నారు. ఆక్వా రంగ సమస్యలపై పోరాటాలు చేస్తామన్నారు. పార్టీ అధ్యక్షుడు జగన్ క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలపై పోరాటం




చేయాలని సూచించారన్నారు. రైతాంగానికి అండగా ఉంటామని అన్నారు.ఈ ప్రభుత్వం వచ్చి సంవత్సర కాలం పూర్తవుతున్నా హామీలు అమలు చేయడం లేదన్నారు. ప్రజలు ప్రభుత్వ వైఫల్యాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు.బియ్యం అక్రమ రవాణా అడ్డుకోలేక పోయారన్నారు. ప్రజలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం పనులపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని కోరారు.ప్రజలు 40శాతం ఓట్లు వైసీపీ కి వేశారని, ప్రజలే వైసీపీకి ప్రతిపక్ష హెూదా ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి,ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ,జడ్పీ ఛైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, మాజీమంత్రి తోట నరసింహం,ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు, మాజీ ఎంపీ వంగా గీత, కొత్తపేట మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, మాజీమంత్రి పినిపే విశ్వరూప్, మాజీమంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, జ్యోతుల చంటిబాబు, ఎమ్మెల్సీ అనంతబాబు,దాడిశెట్టి రాజా, మార్గాని భరత్, పొన్నాడ సతీష్, కురసాల కన్నబాబు, చింతా అనూరాధ, రౌతు సూర్యప్రకాశ రావు, పండుల రవీంద్ర బాబు,జక్కంపూడి రాజా, ముదునూరి ప్రసాదరాజు, మేడపాటి షర్మిల, పిల్లి సుభాష్ చంద్రబోస్, ఎమ్మెల్సీ వంక రవీంద్ర, గాదం శ్రీదేవి, పిల్లి సూర్యప్రకాష్, కారుమూరి నాగేశ్వరరావు, సుంకర శివప్రసన్న, రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని చెరువులు, కాలువలు, డ్రెయిన్లు, వాగులు తదితర వాటర్ బాడీస్ ఆక్రమణలకు, ధ్వంసానికి గురికాకుండా కాపాడాలి

**-జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా**

కాకినాడ, మే 16 (నిజం ప్రతినిధి):శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కోర్టు హాలులో వాటర్ బాడీస్ సంరక్షణపై రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటైన జిల్లా స్థాయి వాచ్ డాగ్ కమిటీ తొలి సమావేశం జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగింగి. సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆక్రమణలు, దుర్వినియోగాల వల్ల జలవనరులు అంతరించి దుష్పరిణామాలకు దారితీయకుండా నివారించేందుకు రెవెన్యూ అధికారుల అధ్యక్షతన, మున్సిపల్, పంచాయితీ, ఇరిగేషన్, కాలుష్య నియంత్రణ తదితర శాఖల అధికారులు సభ్యులుగా జిల్లా, డివిజన్, మండల స్థాయిల్లో ఈ వాచ్ డాగ్ కమిటీలను ఏర్పాటు చేసిందన్నారు. జిల్లా రికార్డులలో నమోదైన చెరువులు, కుంటలు, వాగులు, కాలువలు, డ్రైన్లు తదితర వాటర్ బాడీస్ వివరాలను పరిశీలించి, వీటిలో ఇప్పటికే గురైన వ్యవస్థలను గుర్తించాలని, అలాగే ఇకపై ఆక్రమలు జరుగకుండా నిరోధించాలని జాయింట్ కలెక్టర్ కమిటీ సభ్య శాఖల అధికారులను ఆదేశించారు. ఇరిగేషన్, పంచాయితీ, మున్సిపల్, కుడా యాజమాన్యంలో ఉన్న చెరువులకు కంచెలు ఏర్పాటు ద్వారా పరిరక్షించాలని సూచించారు. కాలువలు, చెరువుల గట్లను డంపింగ్ యార్డులుగా వాడకూడదన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లోని కాలువ గట్లపై కొబ్బరిబొండాలను, కూల్చిన భవన శిధిలాల డెబ్రిస్ ను డంప్ చేయడం వల్ల ప్రవాహాలు కుచించుకుపోతున్నాయని, కాలువలను ధ్వంసం చేస్తున్నా వారిపై కఠిన చర్యలు చేపట్లాలని ఆదేశించారు. అలాగే గ్రామాలు, పట్టనాల్లోని జనావాసాల మురుగునీరు కాలువలు, చెరువుల్లోనికి విడిపెట్టకుండా నిరోధించాలన్నారు. వాటర్ బాడీస్ ఆక్రమణలకు సంబందించిన కోర్టు వివాదాల సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. డివిజన్, మండల స్థాయి వాచ్ డాగ్ కమిటీలను కూడా పునరుత్తేజపరచాలని వాటర్ బాడీల ఆక్రమణలకు గురైనపుడు ఈ కమిటీలు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని, వచ్చే సమావేశానికి జిల్లాలోని వాటర్ బాడీల వివరాలు, వాటిలో జరిగిన ఆక్రమణలు, ఆక్రమణ విస్తీరణంలో ఉన్న పంటల సాగు, సివిల్ నిర్మాణాలు వివరాలు, కోర్టు వివాదాలు, ఇకపై



ఆక్రమణలకు గురికాకుకండా చేపట్టిన చర్యలపై సమగ్ర వివరాలతో హాజరు కావాలని జాయింట్ కలెక్టర్ సభ్య శాఖల అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, మున్సిపల్ పరిపాలన ఆర్.డి. ఆర్.నాగనరశింహారావు, డిపిఓ వి.రవికుమార్, కాకినాడ, పెద్దాపురం ఆర్డిఓలు ఎస్.మల్లిబాబు, కె.శ్రీరమణి, ఇరిగేషన్ ఈఈ శేషగిరిరావు, కాలుష్య నియంత్రణ మండలి, కుడా, డ్రైనేజి, మున్సిపల్ ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

# పేరుకే మినరల్.. అంతా జనరల్...

- నో ల్యాబ్...నో టెస్టింగ్.
- ఎర్రబెల్లిగూడెంలో అక్రమ మినరల్ వాటర్ దందా.
- అనుమతి లేకుండానే నడుస్తున్న వాటర్ ప్లాంట్.
- ప్రజల ఆరోగ్యంతో చెలగాటం
- వాటర్ తాగి మోకాళ్ళ నొప్పులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు.
- చోద్యం చూస్తున్న అధికారులు.
- అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్న గ్రామస్తులు.

మహబూబాబాద్ కేరళ ప్రతినిధి, మే15, (నిజం చెప్తాం న్యూస్).మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం ఎర్రబెల్లిగూడెంలో శ్రీ వెంకటేశ్వర మినరల్ వాటర్ ప్లాంట్ ఇష్టారాజ్యంగా నడుస్తోంది. అనుమతి లేకుండానే గత నాలుగేళ్లుగా ఈ అక్రమ మినరల్ వాటర్ ప్లాంట్ దందా సాగిస్తున్నారు. పేరుకే మినరల్ ప్లాంట్ కానీ అంతా జనరల్ వాటర్ తో దందా సాగిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఎలాంటి జిపి అనుమతులు, ఐ ఎస్ ఐ ప్రమాణాలు, వాటర్ టెస్టింగ్ టెస్టింగ్ కోసం ల్యాబ్ టెక్నీషియన్ తీసుకోకుండానే వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసి ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నారని గ్రామస్తుల నుండి ఆరోపణలు వస్తున్నాయి. అపరిశుభ్ర క్యాన్‌లలో క్వారీలకు, గ్రామస్తులకు సరఫరా చేసిరోజుకు రూ వేలల్లో, నెలకు లక్షల్లో వ్యాపారం చేస్తున్నారని స్థానిక ప్రజలు చెబుతున్నారు. ఎలాంటి నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా మినరల్ వాటర్ వ్యాపారం నిర్వ హిస్తున్నా, ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతున్నా పట్టించుకునే నాథుడు లేడని స్థానికులు వాపోతున్నారు. గత నాలుగేళ్లుగా నీళ్ల వ్యాపారం జరుగుతున్నా స్థానిక పంచాయితీ సెక్రటరీ గాని లేదా అధికారులు గాని ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం విమర్శలకు తావిస్తోంది. ప్లాంట్ల ఏర్పాటుకు నిబంధనలు వాటర్ ప్లాంట్ ఏర్పాట%%కు ప్రపంచ ఆరోగ్యసంస్థ (డబ్ల్యూహెచ్‌వో) నిర్దేశించిన ప్రమాణాలు పాటించాల్సి ఉంటుంది. మినరల్ వాటర్ ప్లాంట్‌ల ఏర్పాటుకు పలు శాఖల అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి. మొదట పరిశ్రమలశాఖ, ఫుడ్‌సెక్యూరిటి, విద్యుత్‌శాఖ, మున్సిపల్ లేదా సంబంధిత గ్రామ, మండల అధికారుల అనుమతులు పొందాల్సి ఉంటుంది. ఐ ఎస్‌ఐ, గ్రౌండ్ పొల్యూషన్ శాఖ ఇలా మొత్తం 6 అనుమతులు పొందాల్సి ఉంటుంది. అదేవిధంగా నీటిని డబ్బాలలో నిం పే ముందు డబ్బాలను శుభ్రం చేయాలి. శు ద్ధిచేసేటప్పుడు ఫ్రీ జర్ ఫిల్టరింగ్‌తో నీటిలో ఎలాంటి మలినాలు లేవని నిర్ధారణ అయ్యేంత వరకు ప్రతి రెండు నిమిషాలకు ఒకసారి నీటిని ప రీక్షించాలి. మలినాలు, బ్యాక్టీరియా లేకుండా శుద్ధిచేసే మెంబ్రియాలను వాడాలి. నీటిలో ఫ్లోరైడ్‌శాతం 1.0 మిల్లీ గ్రాములలోపు ఉండేలా చూసుకోవాలి.కన్నెత్తి చూడని అధికారులుఎర్రబెల్లిగూడెంలో అనుమతులు లేకుండా మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి యథేచ్ఛగా సాగుతున్నా.. అధికారులు మాత్రం అటు వైపు కన్నెత్తి చూడడంలేదు. నిబంధనలు పాటించకుండా నీళ్ల వ్యాపారం చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గ్రా మ, మండల, తాలూకా స్థాయిలలో రాజకీయ నేతల ఒత్తిళ్లు నెలనెలా తాయిళాలు





అందుకొంటున్న అధికారులు ఇవేమీ పట్టించుకోవడంలేదనే విమర్శలు ఉన్నాయి. వేసవి రాగానే వాటర్ ప్లాంట్ నిర్వాహకులు నెలనెలా భారీగా మామూళ్లు అందజేయడం వల్లే అధికారులు చూసీచూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. తనిఖీలు చేయాల్సిన శాఖల అధికారులు సైతం గమ్మున ఉంటున్నారం టే మామూళ్లు ఏ స్థాయిలో అందుతున్నాయో అర్థమవుతోంది. జిల్లా స్థాయి కమిటీ అనుమతితో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా గల్లీస్థాయిలోనే వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేస్తున్నా రు. ఇది ఇలాగే కొనసాగితే ప్రజలు అనారోగ్యం బారినపడే అ వకాశం ఇంకా ఎంతైనా ఉందని, బ్యాక్టీరియా వృద్ధి చెంది గొంతు నొప్పి, కలరా, ఇతర వ్యాధులు సోకే ప్రమాదం ఉందని వైద్యు లు చెబుతున్నారు. అధికారులు ఇప్పటికైనా అనుమతిలేని ఈ వా టర్ ప్లాంట్ పై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై స్పందించిన కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి, కాళేశ్వరం (నిజం చెపుతాం)మే 16: కాళేశ్వరంలో జర్నలిస్టులు పడుతున్న ఇబ్బందులపై జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ స్పందించారు. కాళేశ్వరం ఈవో కార్యాలయంలోని మీటింగ్ హాల్లో ఉన్న భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, మహాదేవపూర్ మండల రిపోర్టర్లను జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శుక్రవారం నేరుగా కలిసి మాట్లాడారు. మీడియాకు జరుగుతున్న ఇబ్బందులపై ఆరా తీశారు. కాళేశ్వరంలో మీడియాకు జరుగుతున్న పరిస్థితులపై జిల్లా కలెక్టర్ కు సీనియర్ జర్నలిస్టు, టీయుడబ్ల్యుజే(ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షుడు, జనంసాక్షి బ్యూరో చీఫ్ తడుక సుధాకర్ వివరించగా, స్పందించిన కలెక్టర్ ఇకనుండి జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బంది జరగకుండా చూసుకుంటామని చెప్పారు. ఈవో కార్యాలయంలోని ఏసీ గల మీటింగ్ హాల్ ను మీడియాకు కేటాయించారు. స్థానికంగా రెండు కంప్యూటర్లు, వైఫై కనెక్షన్ కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సరస్వతి ఘాటు వద్ద కూడా మరో మీడియా సెంటర్ ఏర్పాటుచేసి జర్నలిస్టులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని డిపిఆర్ఓ శ్రీనివాస్ కు సూచించారు. జర్నలిస్టులకు స్నాక్స్, త్రాగునీరు, భోజన వసతి కల్పించాలని కలెక్టర్ ఈ సందర్భంగా చెప్పారు. మీడియా ఇబ్బందుల పట్ల స్పందించిన జిల్లా కలెక్టర్ కు ఈ సందర్భంగా జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఆర్ఓ శ్రీనివాస్, స్టాప్ రిపోర్టర్లు పావుశెట్టి శ్రీనివాస్, దొమ్మాటి రవీందర్, లక్ష్మారెడ్డి, ప్రవీణ్, సంపత్ రావు, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడ తాసిలార్ ములుగుకు బదిలీ




కొత్తగూడ మండల రిపోర్టర్ మే 16( నిజం న్యూస్)మహబూబాబాద్ జిల్లాకొత్తగూడ మండల తహశీల్దార్ రమాదేవి ములుగు బదిలీ అయ్యారు.ములుగు నుండి కొత్తగూడ కు 6ఆగస్టు2023లో బదులు పై వచ్చారు.మళ్లీ ములుగు జిల్లాకే బదిలీపై వెళ్తున్నారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం

-దోమల వ్యాప్తిని అరికడుదాం. డాక్టర్ గుగులోతు రవి

దోర్నకల్ నియోజకవర్గ ఇన్చార్జి మరిపెడ మే 16 నిజం న్యూస్ దోమల వ్యాప్తిని అరికట్టి డెంగ్యూ వ్యాధిని సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యాధికారి డాక్టర్ రవి పేర్కొన్నారు డెంగ్యూ డే సందర్భంగా మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుండి మరిపెడ పట్టణం కార్గిల్ సెంటర్ మరియు బస్టాండ్ సర్కిల్ వరకు అవగాహన ర్యాలీ మరియు మానవహారం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ గారు మాట్లాడారు. ఆర్బోవైరస్ తరగతికి చెందిన నాలుగు రకాల డెంగ్యూ వైరస్ ల వల్ల ఈ వ్యాధి సోకుతుందన్నారు.ఇది మనిషి నుండి మనిషికి ఏడిస్ ఈజిప్టై దోమలద్వారా సంక్రమిస్తుందన్నారు.ఈ జాతి దోమ పైన నల్లని, తెల్లని చారలు ఉండుటవలన దీనిని టైగర్ దోమ అనికూడా పిలుస్తారన్నారు. ఈ దోమలు ఇంటిలోపల, ఆవరణలో ఉండి,పగటిపూట మాత్రమే కుడతాయన్నారు.ఇవి ఎక్కువ దూరం (400 మీటర్లు) ఎగరలేవని, అన్ని రకాల దోమలకంటే ఈ దోమ చాలా బలహీనమైనదగా ఉంటుందన్నారు.డెంగ్యూ వైరస్ తో ప్రభావం అయిన దోమలోనే కాకుండా దోమ గుడ్లలో కూడా ఈ వైరస్ ఉంటుందన్నారు.కాబట్టి త్వరితగతిన ఎక్కువ మందికి వ్యాధి వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. ఈ దోమ మంచినీటి నిల్వలలో మాత్రమే గుడ్లు పెడుతుందని,ఈ వైరస్ వలన ఒకటి కంటే ఎక్కువసార్లు కూడా డెంగీ రావచ్చన్నారు.వ్యాధి లక్షణాలు





ముఖ్యం గాఆకస్మికంగా తీవ్రమైన జ్వరం, తలనొప్పి,విపరీతమైన కండరాలు,కీళ్ల నొప్పులుకళ్ళు నొప్పులు, కంటి కదలిక తగ్గటం , నొప్పి,ఒక్కొక్కసారి శరీరంలో ఎర్రటి దద్దుర్లు ఏర్పడుతాయన్నారుచిగుళ్ళ నుండి రక్తస్రావంఅధిక దాహం, నోరు ఎండిపోవడం వంటి లక్షణాలు ఉంటాయన్నారు.డెంగీ వ్యాధి మూడు రకాలుగా బయటపడవచ్చు..డెంగీ జ్వరండెంగీ హెమరేజ్ జ్వరండెంగీ షాక్ సింద్రోమ్ గా వెల్లడి అవుతుందన్నారు.నివారణ చర్యలు ముఖ్యం గా ఇంటిలోపల, ఇంటి ఆవరణలో ఎక్కడా మూతలేకుండా కొద్దిగా నీళ్ళుకూడా నిల్వ ఉండకూడదన్నారుఉదాహరణకు పూలకుండీల క్రింద, పెంకులు, కొబ్బరిబోండాలు, రుబ్బురోళ్ళు, పనికిరాని వస్తువులు, పాతటైర్లు, తాగి పడేసిన టీ కప్పులు, సీసాలు, , నీటి ట్యాంకులు, సంప్ లు, కూలర్లు, నీటి గుంటలుల్లో ఈ దోమ ఉత్పత్తి అవుతుందన్నారు.దోమలు కుట్టకుండా దోమతెరలు వాడుకోవాలని వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశు భ్రత పాటించాలన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ స్వామి, పబ్లిక్ హెల్త్ నర్సింగ్ ఆఫీసర్ మంగమ్మ, సూపెర్వైసోర్స్ కృష్ణ, ఆచార్యులు, సుదర్శన్, లక్ష్మి కుమారి, మాధవి, పల్లె దవాఖాన సిబ్బంది సాయి శ్రీ, సిరి, సతీష్, ధ్యూస్సీ, తరణి, హెల్త్ అసిస్టెంట్ వీరయ్య, నర్సయ్య, ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- వైద్యాధికారి డాక్టర్ సరోజ




నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మే 16(నిజం న్యూస్)డెంగ్యూ వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ పిలుపునిచ్చారు. శుక్రవారం జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు దోమల నివారణకు జాగ్రత్తలు పాటించాలని, ప్రతి శుక్రవారం డ్రై డే పాటించాలని సూచించారు. వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ప్రజలను చైతన్యం చేయాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతో దోమలు నివారించి డెంగ్యూ జ్వరం రాకుండా కాపాడవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఓ భద్రయ్య, హెల్త్ సూపర్ వైజర్లు రామెల్, కీర్య, %శ్రీ%ప్రేమలత, నర్సింగ్ ఆఫీసర్ ఎస్తేర్, హేమలత, ఫార్మసిస్ట్ లీలరాణి, వైద్య సిబ్బంది, సురేందర్, లింగమూర్తి, సరియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## 108 ప్రోగ్రాం మేనేజర్ గా బాధ్యతలు తీసుకున్న పాటి శివకుమార్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి మే 16(నిజం న్యూస్)ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ మహబూబాబాద్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ గ పాటి శివకుమార్ నియమితులయ్యారు. ఆయన జిల్లాలోని 108(అత్యవసర సేవలు), 102 (అమ్మ ఒడి), 1962(పశు సంచార) సేవలను పర్యవేక్షించనుండగా, గతంలో ప్రోగ్రాం మేనేజర్ గా పనిచేసిన భూమా నాగేందర్ హైదరాబాద్ క్వస్టర్లు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో వరంగల్ నుంచి వచ్చిన శివకుమార్ శుక్రవారం విధుల్లో చేరారు. అనంతరం ఉద్యోగులతో సమావేశమై పలు సూచనలు సిబ్బంది కి చేశారు.

# ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో అధికారపార్టీ నాయకుల జోక్యాన్ని నివారించాలి...






-సీపీఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య.

బయ్యారం:మే. 16.(నిజం చెపుతాం)పదేళ్ళ బిఆర్ఎస్ పాలన అవినీతి అక్రమాలతో సాగిందని,తాము అధికారంలోకి వస్తే పారదర్శకమైన ప్రజాపాలన అందిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చి గత ప్రభుత్వాలను తలదన్నే విధంగా ఏక పక్షంగా వ్యవహరిస్తున్నదని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు.. పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆ పథకాన్ని కాంగ్రెస్ పార్టీ స్వంత పథకంగా మార్చివేసిందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను వేసి ఎలాంటి ప్రమాణాలు, పద్ధతులు పాటించకుండా ఇష్టారాజ్యంగా ఇండ్ల కేటాయింపులు చేస్తున్నారని, సమగ్ర ఇటింటి కుటుంబ సర్వే చేసి ఇందిరమ్మ ఇండ్లకు అర్హులైన వారి పేర్లను పంచాయతీ గ్రామ సభలలో చదివి ఆ లిస్టులను ఆన్లైన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ సర్వే ప్రకారం నిరు పేదలైన వారికి ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను కేటాయించకుండా గుట్టు చప్పుడు కాకుండా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో పేర్లు రాయించుకొని ఎమ్మెల్యే, ఇన్ చార్జ్ మంత్రుల సిఫారసులతో లిస్టు ఫైనల్ చేస్తున్నారని విమర్శించారు. న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో శుక్రవారం బయ్యారం మండల కేంద్రంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించిన అనంతరం ఎమ్మార్వో,ఎంపీడీవో కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఐలయ్య మాట్లాడుతూ ఇప్పటికే నియోజక వర్గానికి 3500 ఇండ్ల చొప్పున లబ్దిదారుల లిస్టు ఫైనల్ అయిందని, 2వ, 3వ దశ లిస్టులు కూడా ఫైనల్ అవుతున్నాయని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించాడని,ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో భారీగా అవినీతి,పక్షపాతం చోటు చేసుకొంటున్నాయని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లను ఎమ్మెల్యేల ద్వారా కేటాయింపులు చేయటంపై పెద్ద ఎత్తున విమర్శలు, వ్యతిరేక రావటం, కోర్టులు కూడా జోక్యం చేసుకోవటంతో వెనక్కి తగ్గి లాటరీ పద్ధతిలో ఇండ్లను ఎంపిక చేసే విధంగా జీవో నెంబర్ 12ను తీసుకొచ్చిందని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం ఆ పద్ధతిని కూడా పాటించకుండా ఇష్టానుసారంగా,ఏకపక్షంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుకు జరుపుతున్నారని ఆరోపించారు.పార్టీ జిల్లా నాయకు మో ళ్ళ మురళీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు బండారి ఐలయ్య మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రజాప్రతినిధుల, అధికార పార్టీ నేతల జోక్యాన్ని నివారించాలని, రేవంత రెడ్డి ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే ప్రాతిపదికగా నిరుపేదలకు ప్రాధాన్యతా క్రమంలో ఇందిరమ్మ ఇండ్లను గ్రామసభల ఆమోదం తో కేటాయించాలని డిమాండ్ చేశారు.ఇందిరమ్మ ఇండ్ల కమిటీలను రద్దు చేసి ఇండ్ల ఎంపిక బాధ్యతను అధికారులకు అప్పగించాలని కోరారు.ఈ కార్యక్రమంలోపార్టీ నాయకులు మాదంశెట్టి నాగేశ్వరరావు,తుడుం వీరభద్రం,నేతకాని రాకేశ్,రామగిరి బిక్షం,ఏపూరి వీరభద్రం,యాకన్న,తోకల వెంకన్న,పూనెం బిక్షం,చింతా వెంకన్న,రామచంద్రుల మురళీగుండెబోయిన లింగమల్లు,మెంగు భగవాన్,కొదుమూరి నాగేశ్వరరావు,తేజావత్ శోభన్,భూక్యా రాము,మేకపోతుల నాగేశ్వరరావు,పాయం సమ్మయ్య,గంగారపు బిక్షం,బొల్లం సోమక్క,గండెల పునేశ్,యాకూబ్ పాష,మేరుగుమల్ల శంకర్,చల్లా క్రిష్ణ,బానోత్ హెూళీ,అవిరె నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క కి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో పాల్గొనేందుకు విచ్చేసిన రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డి. అనసూయ సీతక్క, అధికారులకు బైంసా హెలిప్యాడ్ వద్ద పూల మొక్కతో స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, తదితరులు.

# పీ సీ ఆర్ పౌండేషన్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతికి 50 కేజీల బియ్యం అందజేత




జన్నారం, మే 16, (నిజం చెపుతాం న్యూస్): జన్నారం మండలం కేంద్రంలో రానున్న హనుమాన్ జయంతి సందర్భంగా పోనకల్ సుందరయ్య నగర్ లోని ఆంజనేయ స్వామి ఆలయం కు పీసీఆర్(పూర్ణచందర్ రావు) పౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీల బియ్యాన్ని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్ణచందర్రావు పౌండేషన్ వ్యవస్థాపకులు ముడుగు ప్రవీణ్ కుమార్, పౌండేషన్ సభ్యులు, పొనకల్ మాజీ ఎంపిటిసి రాగుల శంకర్, ప్రశాంత్, కుమార్, గంగన్న, గ్రామస్తులు నిరోషా, విజయ, జయ, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ వ్యాధి నివారణ అందరి బాధ్యత



**- డెంగీ వ్యాధి పై అవగాహనా ర్యాలీ**
**- నివారణ చర్యలే ముందుచూపు ఫ్రైడే ను డ్రైడే గా నిర్వహించాలి**

తలమడుగు మే 16( నిజం చెపుతాం ప్రతినిధి ): జాతీయ డెంగీ దినోత్సవాన్ని పురస్కరించుకుని వ్యాధి నివారణపై అవగాహన మరియు నివారించే మార్గాలను తెలుపుతూ విస్తత ప్రచారం చేశారు తలమడుగు మండల కేంద్రం లోని వైద్య సిబ్బంది.శుక్రవారం తలమడుగు మండల కేంద్రం లో వైద్య సిబ్బంది డెంగీ వ్యాధి పై అవగాహనా ర్యాలీ నిర్వహించరు ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ హరీష్ మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధి నియంత్రణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ సంయుక్త ఆదేశాల మేరకు జాతీయ డెంగీ దినోత్స వాన్ని నిర్వహించాడం జరిగిందనీ డెంగీ దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధి దీనిపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు మూడు పద్ధతులను పాటించి డెంగీని నివారించావచ్చని అవి పరిశుభ్రతను పాటించడం ఇంట్లో నీ పాత్రలపై మూతలు ఉంచడం ఇంటి చుట్టుపక్కల మరియు పరిసరాల లో దోమల ఉత్పత్తి అయ్యే నీటి నిల్వలు ఉన్నాయేమో పరిశీలించి జాగ్రత్తలు పాటించచడం ఈ వ్యాధి నివారణ పెరుగుతున్న డెంగీ కేసులను దృష్టిలో ఉంచుకుని డెంగ్యూ జ్వరం గురించి అవగాహన పెంచడానికి ఈ దోమల ద్వారా సంక్రమించే వైరల్ వ్యాధికి వ్యతిరేకంగా నివారణ చర్యలను ప్రోత్సహించడానికి ప్రతి ఏడాది జాతీయ డెంగీ దినోత్సవం జరుపుకోవడం జరుగుతుంది డెంగీ జ్వరం వ్యాప్తిని ఎదుర్కోవడానికి వ్యాధి నియంత్రించడానికి నిరంతర ప్రయత్నాలను మా తరపున ప్రయత్నాలు ప్రచారం చేస్తున్నాం అని అన్ని వ్యూహాల ద్వారా ప్రాణాంతక డెంగీ వ్యాధి నివారించడానిక ప్రమాదకరమైన డెంగీ నుంచి రక్షణ పొందేందుకు డెంగీ గురించి అవగాహన పెంచడానికి డెంగీ నివారణ దినోత్సవం రోజుగా జరుపుకోవడం జరుగుతుంది అని ప్రతి ఫ్రైడే ను డ్రై డే గా జరుపుకోవాలని తెలిపారు కార్యక్రమంలో హెచ్ఈవో చిన్నాన్న పిహెచ్ఎన్ నిర్మల కుమారి సూపర్వైసర్ లీల ఏఎన్ మ్ సత్యశీల సుజాత సాధన అనిత అనిల్ ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పట్టువీడని విక్రమార్కుడు....

**- గ్రామస్తుల బాగోగూలే అతని లక్ష్యం.**
**- పొగిడిన మండల తాసిల్దార్ చంద్రశేఖర రావు,ఎంపీడీవో ఎర్ర వీరస్వామి.**

గూడూరు ప్రతినిధి మే 16, నిజం చెబుతాం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విలేకరుల సమావేశంలో మండల తాసిల్దార్ చంద్రశేఖర్ రావు, మండల ప్రజా పరిషత్ అధికారి ఎర్ర వీరస్వామి లు పాల్గొని మాట్లాడుతూ గత 7 8 నెలల నుండి ప్రజలకు నానా ఇబ్బందులు గురిచేస్తూ ప్రజల ఇళ్లల్లోకి దూరి దొరికిందంతా దోచేస్తున్న కోతుల బెడద తేటతెల్లమైపోయింది. గూడూరు మండల కేంద్రంలో కోతల బెడద తగ్గించడానికి గూడూరు కాంగ్రెస్ పార్టీ నాయకుడైన వాంకుడోత్ కొమ్మాలు గత కొన్ని నెలల నుండి కోతులను పట్టించడానికి ఖర్చును వెచ్చించారు. చెన్నై నుండి గత నాలుగైదు నెలల క్రితం 2,200 కోతులను వాటిని పట్టేందుకు అయ్యే ఖర్చు దాదాపు 15 లక్షలు ఖర్చు చేసి కోతులను పట్టించడం జరిగింది. గూడూరు గ్రామస్తులకు కోతుల నుండి వచ్చే బెడదను తప్పించి వారి సమస్యను పరిష్కరించారనీ అధికారులు వాంకుడోత్.కొమ్మాలు కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలో కోతులు ఉన్నప్పుడు పండించిన పంటలను నాశనం చేసేదే కాకుండా కాయగూరలను చిన్నాభిన్నం చేసి ప్రజలకు నష్టం కలిగించేవి.కోతులు ఇండ్లలోకి దూరి పెద్ద, చిన్నవారిని




తేడా లేకుండా వారిపై దాడి చేసి క్రూరంగా గాయపరిచేవి. ప్రత్యేకంగా పంట పొలాలు చేతికందేలోపే పంట పొలాల పైకి మందలుగా చేరి ఇష్టం వచ్చిన రీతిలో రైతులను ప్రజలను నష్టపరిచి తినేవి.ప్రజలకు మేలు జరిగే విధంగా వాంకుడోత్.కొమ్మాలు ముందుకు వచ్చి ప్రజలకు కోతుల బెడద తప్పించేందుకు ముందుకు వచ్చారు. ప్రజలు వాంకుడోత్ కొమ్మాలకు బ్రహ్మరాదం పడుతున్నారు. ప్రజల కోసమే కొమ్మాలు, కొమ్మాలు కోసమే ప్రజలు అన్నట్లు గూడూరు గ్రామమంతా కొమ్మాలు చేసిన పనికి విశేషా ఆదరణ ఆశీర్వాదం కొమ్మాలు కు దక్కింది. పంట పొలాలు కాయగూరలు నాలుగు మెతుకులు కడుపులోకి పోతున్నాయి అంటే కారణం కొమ్మాలే అని ఊరు వాడ కోడైకుస్తున్నది. కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు చంటి స్వామి, ఎండి రసూల్, మాదాసు రమేష్, పేరాల సురేందర్ యూత్ టౌన్ అధ్యక్షులు వల్లెపు నాగరాజు,సుర గంగయ్య, పేరాల.సురేందర్,చిన్నబోయిన ఉప్పలయ్య,వాంకుడోత్ సోమన్న, బోడ రవి వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# వడ్ల కొనుగోలును వేగవంతంగా పూర్తి చేయాలి

**- మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

మహబూబాబాద్ మే 16 టౌన్ రిపోర్టర్ (నిజం చెప్తా న్యూస్ )కొనుగోలు చేసిన ధాన్యాన్ని వేగంగా మిల్లులకు తరలించాలి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం తడవకుండా చర్యలు తీసుకోవాలి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డిశుక్రవారం హైదరాబాద్ డా.బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ రావులు యాసంగి ధాన్యం సేకరణ పై జిల్లా కలెక్టర్లు,అదనపు కలెక్టర్లు, సంబందిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వడ్ల కొనుగోలు విషయంలో ప్రతి రైతు ఇబ్బందిపడకుండా, నష్టపోకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరిస్తుందని, ఇప్పటికే ధాన్యం కొనుగోలు చివరి దశలో ఉందని, ఇంకా రానున్న పది పదిహేను రోజుల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని ఈ మధ్యలో అనుకోని వర్షాల వల్ల, అధిక ఉష్ణోగ్రతల వల్ల రైతులకు ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని మంత్రి అధికారులకు సూచించారు. రాష్ట్రంలోని జిల్లాలో కొనుగోలు చేసిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా మిల్లులకు త్వరగా తరలించేలా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని అదే విధంగా వర్షాలు పడుతున్నందున వడ్ల కొనుగోలు కేంద్రాలలో






సరిపడా టార్పాలిన్లను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, గన్ని బ్యాగులు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అన్నారు.ఈ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటలలో రైతుల ఖాతాలలో జమ చేయాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా సన్న వడ్లకు బోనస్ ను అందజేస్తుందని అన్నారు. కొన్ని చోట్ల ధాన్యం కొనుగోలు కేంద్రాలపై ప్రచురితమైన వార్తలపై ఎప్పటికప్పుడు అధికారులు సమీక్షిస్తూ తప్పుడు వార్తలపై స్పందించి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ ) కె.వీరాబ్రహ్మాచారి, సంబంధిత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ గత సీజన్ తో పోలీస్తే ఈ సారి కొనుగోలు నాలుగింతలు పెరిగిందన్నారు. అందుకు తగినట్లుగా జిల్లాలో ఇప్పటి వరకు సుమారు 1 లక్షా 16 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, సుమారు 1 లక్షా 03 వేల ధాన్యాన్ని మిల్లులకు తరలించామని, ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రత్యేకంగా అధికారులు నియమించి రవాణా తదితర ఏర్పాట్లపై పకడ్బందీ చర్యలు తీసుకున్నామని నిత్యం పర్యవేక్షణ చేస్తూ ఎక్కడ జాప్యం లేకుండా ఇబ్బందులు లేకుండా జిల్లా వ్యాప్తంగా చర్యలు తీసుకున్నామని ఆయన వివరించారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డిఆర్డిఎ మధుసూదన రాజు, డిసిఓ వెంకటేష్వర్లు, డిఎస్ఓ ప్రేం కుమార్, డిఎంసివిల్ సప్లై అధికారి కృష్ణవేణి, డి.ఎ.ఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ట్రాన్స్పోర్ట్ అధికారి సాయి చరణ్, తదితరులు పాల్గొన్నారు.

# భూభారతితో భూసమస్యలకు శాశ్వత పరిష్కారం

**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.**

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెప్పుతాం) రైతుల భూసమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.నిర్మల్ జిల్లా కుంటాల మండల కేంద్రంలోని మున్నూరుకాపు సంఘ హాలులో శు క్రవారం నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో మంత్రి డి. అనసూయ (సీతక్క), సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్, కలెక్టర్ అభిలాష అభినవ్, శాసన సభ్యులు, అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజల భూసమస్యలు తొలగించేందుకు భూభారతి చట్టం ప్రభావవంతంగా అమలవుతుందన్నారు. రెవెన్యూ సేవలను పారదర్శకంగా, వేగంగా అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామన్నారు. భూములకు సంబంధించి వాస్తవిక డేటాతో పత్రాలు ఇవ్వడం వల్ల భవిష్యత్తులో వివాదాలు తలెత్తే అవకాశం ఉండదన్నారు. జూన్ 2వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయనున్నట్లు తెలిపారు. భూభారతి లో అప్పీల్ వ్యవస్థను క్రమబద్ధీకరించినట్లు పేర్కొన్నారు. భూ యజమానులకు భూ మ్యాపులను పట్టాదారు



పాస్ బుక్ లో ముద్రించి అందించనున్నట్టు చెప్పారు.ఈ సందర్భంగా భూ పరిమితుల గుర్తింపునకు రాష్ట్ర వ్యాప్తంగా 6 వేల మంది లైసెన్స్ పొందిన సర్వేయర్లను నియమిస్తున్నట్లు తెలిపారు. అలాగే త్వరలో గ్రామ రెవెన్యూ అధికారులను నియమించనున్నట్టు వెల్లడించారు. అర్హులైన పోడు భూముల రైతులకు పట్టాలు, సొంత ఇల్లు లేనివారికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించనున్నట్టు పేర్కొన్నారు. మొదటి విడతగా ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు కేటాయించామని, మిగతా నాలుగు విడతల్లో మరిన్ని ఇళ్లు మంజూరు చేస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ, భూమికి మించిన ఆస్తి మనిషికి లేదన్నారు. అంబేద్కర్ జయంతి రోజున ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి చట్టం రైతులకు వరంగా నిలుస్తుందన్నారు. నిజమైన భూ యజమానులకు న్యాయం జరిగేలా చట్టం ఉందన్నారు సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, రైతుల భూసమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం కీలకం అన్నారు. పలు రాష్ట్రాల చట్టాలను అధ్యయనం చేసి, నిపుణుల సలహాలు తీసుకున్న తర్వాతనే ఈ చట్టాన్ని రూపొందించామన్నారు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, కుంటాల మండలాన్ని పైలట్ మండలంగా ఎంపిక చేసి గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామన్నారు. ఇప్పటికే అనేక దరఖాస్తులు పరిశీలించి పరిష్కరించామని తెలిపారు. ఈ సందర్భంగా పరిష్కరించిన భూదరఖాస్తులకు సంబంధించి పత్రాలను మంత్రులు, అధికారులు పంపిణీ చేశారు. అలాగే కడెం మండలంలోని పునరావాసిత గ్రామాలైన రాంపూర్, మైసంపేట్ వాసులకు యాజమాన్య హక్కు పత్రాలు అందజేశారు. ఈ సదస్సులో ఎమ్మెల్యేలు పవర్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు ఆనంద్ రావు పటేల్, భీమ్ రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సయ్యద్ అర్జుమంద్ అలీ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీవోలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, తహసీల్దార్లు, మహిళలు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# బోరిగాం ఘటనపై స్పందించిన నారాయణరావు పటేల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)బైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ బుధ పౌర్ణిమ సందర్భంగా ముధోల్ మండలం లోని బోరిగం గ్రామం లో ఏదైతే ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందో బోరిగం లో దురదృష్టకరం ఏది ఏమైనప్పటికీ ఇరువర్గాలు సమర్సముగా కూర్చొని పరిస్కరించుకొని మరియు అదే రోజు కలెక్టర్ ఎస్పీ రావడం జరిగింది మరియు కలెక్టర్ అక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అలాగే నేడు రెవెన్యూ మినిస్టర్ మన నియోజకవర్గానికి రాబోతున్నారు కావున వారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానని మాట్లాడేరు మరియు వాళ్ళు ఒక వేళ కూర్చొని పరిష్కరించడానికి అవకాశం ఉంటే నా వంతు నేను కూడా ప్రయత్నం చేస్తా వాళ్లకి ఒకటే మనవి చేస్తున్న మనం కలిసి మెలిసి ఉంటే మంచిది కలిసి ఉంటేనే సుఖము ఉందని ఉద్దేశంతో మనం ఎన్నో తరతరాల నుంచి కలిసి ఉంటున్నాం చిన్నచిన్న విషయంలో



రెండు వర్గాల్లో కొంతమంది రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు ఆ రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రోత్సహించకుండా సమరహస్య పూర్వంగా అధికార సమక్షంలో ఇరువర్గాల సమక్షంలో ఆ సమస్యను పరిష్కరించుకుందామని మాట్లాడేరు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ ముత్యం రెడ్డి గంగారెడ్డి బషీర్ బంక బాబు దేవి దాస్ రామచంద్ర రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# దర్జాగా అక్రమ ఇసుక దందా....

- ఖిల్లా గణపురంలో జోరుగా ఇసుక దందా
- వాహనాలు పట్టించినా చర్యలు శూన్యం
- అధికారుల తీరుపై రైతులు ప్రజలు మండిపాటు





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా ఖిల్లా గణపురం మండలం కేంద్రం పిల్లి వాగు లో అక్రమ ఇసుక రవాణా దర్జాగా సాగుతుంది. పట్టించుకోని అధికారులు. విచ్చలవిడిగా టిప్పర్ల నుండి ఇసుక రవాణా,సమాచారం ఇచ్చిన పట్టించుకోవడంలేదని స్వయంగా వాహనాలను పట్టించిన ఫలితం లేదని రైతుల ఆరోపిస్తున్నారు. చీకటి పడిందంటే వాగులో జెసిబిలు టారాసు బండ్ల తో ఇసుక మాఫియా హల్చల్ చేస్తున్నది.ఆయా గ్రామాల్లో ఇసుక తరలిపోవడంతో వ్యవసాయ బోరుబావులు ఎండిపోయి నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు. పూర్తి ఆధారాలతో వీడియోలు చిత్రాలను చూయించిన అధికారులు పట్టించుకోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.అధికారులు స్పందించి ఇసుక అక్రమ రవాణాకు అడ్డకట్ట వేయాలని ప్రజలు రైతులు కోరుతున్నారు.

# ఎన్నికల్లో మీరు ఇచ్చిన వాగ్దానాల సంగతి ఏంటో ప్రజలకు చెప్పాలి??

- ఎన్నికల హామీలు అమలు చేయాలి
- 18 నెలలు అయింది పద్దెనిమిది పైసల పని లేదు
- పొద్దుగాల లేస్తే నిరంజన్ రెడ్డిని తిట్టాలి
- మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మారెడ్డి,జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి ఘాటుగా విమర్శించారు.మేఘారెడ్డి మెగా బ్రోకర్ గా మారిన వైనం.ఉమ్మడి జిల్లాలో, హైదరాబాద్ సచివాలయంలో కమీషన్లు ఇవ్వలేక కాంట్రాక్టర్లు చేసిన ఆందోళన అందరికీ తెలుసు.కుంభకర్ణుడిలాగ ఆరు నెలలకోసారి నిద్రలేచి నిరంజన్ రెడ్డినీ తిట్టే నీవు ఎక్కడ మేఘారెడ్డి?నిరంజన్ రెడ్డినీ ఉరితీయడం కాదు...నిన్ను ఊరి పొలిమేరలు దాటించే రోజులు దగ్గర పడ్డాయి.ఎమ్మెల్యే అసహనం వీడండి.ఎన్నికలలో మీరిచ్చిన వాగ్దానాల సంగతేంటో ప్రజలకు చెప్పాలని,18నెలలు అయ్యింది పద్దెనిమిది పైసల పనిలేదు పేపర్ లో పులిలాగ వచ్చాయి. 1000కోట్లు రానున్నాయి 1000కోట్లు అంటూ ఊరించడమే పనిగా పెట్టుకొని ప్రజలను ఏమార్చినట్లు ప్రతిపక్షాలను ఏమార్చాలని చూస్తే తగ్గేదే లేదు గుర్తుపెట్టుకొని మాట్లాడాలని హెచ్చరిస్తున్నాము అని పొద్దుగాల లేస్తే నిరంజన్ రెడ్డి నీ తిట్టాలి నిరంజన్ రెడ్డినీ తిట్టాలి ఇదే మీ పని మీకు నిరంజన్ రెడ్డి ఫోబియా పట్టినట్టు ఉంది మిమ్మల్ని నిమ్స్ హాస్పిటల్ కు తరలించాలని కుటుంబ సభ్యులకు సూచిస్తున్నాం. అని ఎన్నికలకు ముందు ఆరు చందమామలను దించుతా...ఏడు సూర్యులను దించి అభివృద్ధి చేస్తా అని లేనిపోని వ్యక్తిగత విషయాలు ప్రచారం చేసి గెలిచిన నీవు ఎన్ని వాగ్దానాలు అమలు పరచారో ఏమాత్రం అభివృద్ధి చేశారో ఆత్మవిమర్శ చేసుకోండి అని జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ మాజీ మార్కెట్ చైర్మెన్ లక్ష్మారెడ్డి ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో రహీం, హుస్సేన్, సునీల్ వాల్మీకి, చిట్యాల రాము, పాల్గొన్నారు.

# పదోన్నతులు పోలీసులకు బాధ్యతను పెంచుతాయి

**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)పోలీసు వ్యవస్థలో నిరంతరంగా సేవలందించి ఈరోజు పదోన్నతి పొందుతున్న రేవల్లి పోలీస్టేషన్ ఏఎస్సై, పి, మల్లయ్య , వీపనగండ్ల పోలీస్టేషన్ ఏఎస్సై, ఎ,చంద్రారెడ్డి, పెద్దమందడి పోలీస్టేషన్ ఏ ఎస్సై,మహ్మద్ నాయిూముద్దీన్, చిన్నంబావి పోలీస్టేషన్ ఏఎస్సై, జయన్నలు, ఎస్సైలుగా, పదోన్నతి పొందిన పోలీసులు శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. పదోన్నతి పోలీసులకు ఎస్పీ గారు పదోన్నతి చిహ్నాలను అలంకరించి శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. పోలీసుశాఖలో పదోన్నత్తులు మరింత బాధ్యతను పెంచుతాయని అన్నారు, పదోన్నతులు పొందిన పోలీస్ సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో ప్రజలకు సేవలు అందించాలని కోరారు.పోలీసు శాఖలో క్రమశిక్షణతో బాధ్యతగా విధుల పట్ల నిబద్ధతతో



వ్యవహరించే ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు, గౌరవ మర్యాదలు లభిస్తాయని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ సీఐ, నరేష్, రిజర్వ్ ఇన్స్పెక్టర్, అప్పలనాయుడు,జపదోన్నతి పొందిన ఎస్సైలు మరియు కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

# సీజినల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలి..






**- జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)జాతీయ డెంగ్యూ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా అల్లె శ్రీనివాసులు అధ్యక్షతన జిల్లాల్లోని జిల్లా అధికారులకు మరియు ప్రభుత్వ వైద్యాధికారులకు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్ల కు మరియు ప్రైవేట్ డయాగ్నోస్టిక్ పరీక్ష కేంద్రాల ల్యాబ్ టెక్నీషన్లకు జిల్లా సమన్వయ సమావేశం జరిగింది.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్ష కాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అన్ని ప్రభుత్వ శాఖల అధికారుల మధ్య సమన్వయంతో పారిశుధ్య కార్యక్రమాల నిర్వహణ బాధ్యత చేయాలని,వ్యాధి కారకం గుర్తించి అవసరమైన స్వతర చర్య వల్ల వ్యాధి ప్రబలే అవకాశం ఉండదని, నీటి నిలువ ఉండే ప్రదేశములను,మురికి కాలువలు పరిశుభ్రం చేయాలి,పాత టైరులు,పాత సీసాలు,డబ్బలు,కొబ్బరికాయలో నీటి నిలువ లేకుండ చేయాలి. ఇప్పటినుంచే ప్రతి శుక్రవారం పారిశుధ్య మరియు పరిసరాల పరిశుభ్రత కార్యక్రమం మరియు వర్ష కాలంలో వచ్చే సీజినల్ వ్యాధుల పట్ల అవగాహన కార్యక్రమాలు చేయాలని,వర్ష కాలంలో మంగళవారం మరియు శుక్రవారం పరిసరాల పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించినారు.ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల యందుడెంగ్యూ రాపిడ్ టెస్టులు ఎక్కువగా చేయాలి,రాపిడ్ టెస్టు పాజిటవ్ వచ్చిన వారికీ ఏలిసా టెస్టు ఖచ్చితంగా చేయించుటపాజిటవ్ కేసు వచ్చిన పరిసరాల్లో వ్యాధి కారకలను గుర్తించి అవసరమైన చర్యలను తీసుకోవాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా జి జి హెచ్ సూపర్డెంట్ డా రంగారావు, డిసీ హెచ్ ఎస్ డా చైతన్య గౌడ్, ఉప జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా బండారి శ్రీనివాసులు, ప్రొగాం అధికారి డా సాయి నాథ్ రెడ్డి మరియు ఇతర ప్రొగం అధికారులు డా రామచంద్ర రావు,డా జాన్సి,డా పరిమళ, డా మంజుల మరియు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు మరియు ప్రైవేట్ ఆసుపత్రుల డాక్టర్లు, ఆరోగ్య సిబ్బంది, ల్యాబ్ నిర్వాహకులు, ల్యాబ్ టెక్నీషన్లు పాల్గొన్నారు.

# మ్యాథమెటిక్స్ శిక్షణ శిబిరాన్ని సందర్శించినా జిల్లా కలెక్టర్





ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం) జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మరియు విద్యాశాఖ రీజినల్ జాయింట్ డైరెక్టర్ శ్రీమతి విజయలక్ష్మి జిల్లా పరిషత్ బాలుర హై స్కూల్ వనపర్తి నందు జరుగుతున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ శిబిరాన్ని సందర్శించడం జరిగింది.జిల్లా కలెక్టర్ మ్యాథమెటిక్స్ శిక్షణ శిబిరాన్ని సందర్శించి ఉపాధ్యాయులతో గణిత శాస్త్రం యొక్క లోటుపాట్లను చర్చించడం జరిగింది. మన జిల్లాలో 450 పదవ తరగతి విద్యార్థులు గణిత శాస్త్రమునందు ఫెయిల్ అయినారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం లోనే వెనుకబడిన విద్యార్థులకు ప్రాథమిక గణిత శాస్త్రం యొక్క పద్ధతులను తార్కిక ఆలోచన పద్ధతులను కాన్సెప్ట్ వారిగా విద్యార్థులకు బోధించాలని సూచించారు. విద్యార్థులు గణిత శాస్త్రంలో తమ ప్రతిభను మెరుగుపరచుకుంటే మిగతా అన్ని సబ్జెక్టులలో గణితశాస్త్ర ప్రభావంతో అన్ని అంశాలలో చురుకుగా విద్యార్థులు ఉంటారని సూచించారు. జిల్లాలో గణిత శాస్త్ర అభివృద్ధి కొరకు విద్యార్థులలో తగు మెలకువలు నేర్పించుట కొరకు ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి వచ్చే విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్క విద్యార్థి పదవ తరగతిలో ఉత్తీర్ణులు అగుటకు తన వంతు సహాయం చేస్తానని దానికి కొరకు ఉపాధ్యాయులు తగిన సమయం కేటాయించి విద్యార్థులకు గణితశాస్త్రం మెలకువలను నేర్పాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో రీజినల్ జాయింట్ డైరెక్టర్ విజయలక్ష్మి మేడం జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ ఘనీ, పరీక్షల నిర్వహణ విభాగం అధికారి గణేష్ జిల్లా సమన్వయకర్తలు శేఖర్ మహానంది యుగంధర్ మరియు సెంటర్ ఇన్చార్జిలు ఆనంద్ మరియు గురురాజు జిల్లా రిసోర్స్ పర్సన్స్ లు పాల్గొన్నారు

# మినరల్ వాటర్‌తో ఆరోగ్యం పదిలం





**- జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)శుక్రవారం పెబ్బేరు మండలం,అయ్యవారిపల్లిలో కమ్యూనిటీ ప్యూరీ వాటర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వాటర్ ప్లాంట్ ను జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...మనిషికి నీరు జీవనాధారమని ఆరోగ్యంగా జీవించడానికి స్వచ్ఛమైన నీటిని తాగాలని ఈ మినరల్ వాటర్ వల్ల లవణాలలతో కూడిన నీరు లభిస్తుందని తెలిపారు.ఇది సాధారణంగా సహజ మినరల్ స్ప్రింగ్స్ నుండి వస్తుంది.ఈ నీటిలో లవణాలు మరియు ఇతర ఖనిజాలు ఉంటాయని అన్నారు. ఇవి ప్రత్యేకమైన రుచిని మరియు ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తాయని ఇందులో కాల్షియం,మెగ్నీషియం, పొటాషియం వంటి పోషకాలు అదనంగా ఉంటాయన్నారు. జీర్ణక్రియ మెరుగుపరుస్తూ మూత్రపిండాలు శుభ్రపరుస్తాయనీ, రక్తపోటును తగ్గిస్తుందనీ ఎముకలను బలోపేతం చేస్తుందని పేర్కొన్నారు. వీటిలో సాధారణ నీటి కంటే ఎక్కువ ప్రయోజనాలు ఉన్నందువలన ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో వనపర్తి ఎక్సైజ్ సీఐ, వెంకట్ రెడ్డి,కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ మేనేజర్, రమేష్, సంస్థ ప్రతినిధులు శ్రీనివాసరావు,ముజీబ్, గ్రామ పెద్దలు మరియు దేవాలయం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రావుల పద్మమ్మ జ్ఞాపకార్థం వెండి వస్తువులు వితరణ..

- అమ్మవారికి మొక్కులు చెల్లించిన రావుల...
- 50 తులాల వెండి వస్తువులు వితరణ
- మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)వనపర్తి జిల్లా పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో నూతనంగా నిర్మించిన శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారిని దర్శించుకున్న మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి వారి అమ్మ కీ,,శే.రావుల వెంకటపద్మమ్మ జ్ఞాపకార్థంగా నేడు ఆలయానికి శఠగోప్యము, స్థాలీ,ఉద్ధరిని,అరివేని పాత్ర.గంట మొత్తం"50 తులాల వెండి" వస్తువులను మొక్కుబడిగా అమ్మవారికి చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు గోవర్ధనా చారి రావుల కుటుంబం పేరు పై అష్టోత్తరలతో ప్రత్యేక పూజలు చేసి మంగళహారతి,తీర్థ ప్రసాద వితరణ చేశారు. అమ్మవారి ప్రతిష్ఠ కోసం కష్టపడిన కమిటీ సభ్యులను రావుల చంద్రశేఖర్ రెడ్డి అభినందించి సత్కరించారు. అనంతరం కమిటీ సభ్యులు రావుల చంద్రశేఖర్ రెడ్డిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల టౌన్ అధ్యక్షులు వనం రాములు, పెబ్బేర్ మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రే స్వామి, పెబ్బేర్ బి.ఆర్.యస్. మీడియా కన్వీనర్ వడ్డే రమేష్ , రాజశేఖర్,దిలీప్ రెడ్డి, మాధవరెడ్డి, గోల్డ్ బాలస్వామి,టి.యన్.



ఎల్లారెడ్డి, సీతారాం వెంకటేశ్వర్లు,మాజీ ఎంపీటీసీ సభ్యులు ఆంజనేయులు,ఎల్లయ్య, ఆలయ ప్రధాన కార్యదర్శి వడ్డే.ఈశ్వర్ (గురుస్వామి), బి ఆర్ ఎస్ మండల నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, రావుల చంద్రశేఖర్ రెడ్డి, అభిమానులుపాల్గొన్నారు

# డెంగ్యూ వ్యాధి గురించి అవగాహన సదస్సు....



ఇచ్చోడ మే 16(నిజం చెబుతాం) ఇచ్చోడ మండల కేంద్రంలో ఈ రోజు జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా తలమద్రి గ్రామంలో పల్లె దవాఖాన ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి వల్ల వచ్చే ప్రమాదకరమైన రోగాల గురించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని చెప్పడం జరిగింది. అదేవిధంగా వచ్చే నెల నుండి వర్షాలు కురుస్తాయి కాబట్టి తలమద్రి గ్రామంలో ఉండే ప్రజలందరు మీ ఇంటి చుట్ట ఉన్న పరిసరాలను పరిశుభ్రతగా ఉండేటట్లు చూసుకోవాలిని అలాగే నీటిని నిలవకుండా జాగ్రత్తలు తీసుకోవని చెప్పడం జరిగింది.కార్యక్రమంలో పల్లె దవఖాన వైద్యులు %మీనూ% ప్రశాంత్, %రూచీవీ% విజయ,సంగీత ఆశ వర్కర్లు పాల్గొనడం జరిగింది

# మలేషియా జైలులో ఉన్న కార్మికులకు భరోసా



జన్నారం, మే16, (నిజం చెపుతాం న్యూస్): కడెం మండలంలోని లింగపూర్ కి చెందిన రాచకొండ నరేష్,శ్రీనివాస్, దస్తురాబాద్ మండలం మున్యాల్ కి చెందిన రవీందర్ మలేషియాలోని జైలులో కొంత కాలంగా మగ్గుతున్నారు.జైలులో అవస్థలు పడుతున్నామని బాధిత కుటుంబీకులు బీఆర్ఎస్ పార్టీ ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య జాన్సన్ నాయక్ కు విలపిస్తూ చెప్పారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహకారంతో స్పందించిన ఆయన వారిని స్వదేశానికి తీసుకురావాలని బాధితుల కోసం మూడు రోజుల క్రితం మలేషియా దేశానికి వెళ్లారు.అకారణంగా జైలులో ఉన్న ముగ్గురిని సొంత డబ్బులతో న్యాయ వాదులను సంప్రదించి ఇంటికి చేరుకునేలా కృషి చేస్తున్నట్లు భరోసా కల్పించారు.ప్రస్తుతం వారిని జైలులో కలిసి స్థితిగతులు తెలుసుకున్నారు.త్వరలో స్వదేశానికి తీసుకువెళ్తానని తెలిపారు.

# డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి !





జన్నారం, మే 16, (నిజం చెపుతాం న్యూస్): డెంగ్యూ వ్యాధి ప్రబలకుండా ముందస్తుగా జాగ్రత్తలు తీసుకోవాలని జన్నారం మండల ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ఉమాశ్రీ కోరారు.శుక్రవారం ఉదయం జాతీయ డెంగ్యూ దినోత్సవం పురస్కరించుకుని స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆవరణలో వైద్య సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించి , డెంగ్యూ వ్యాధిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఉమాశ్రీ మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇంటి పరిసరాలలో నీరు నిలువకుండా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి మంగళవారం , శుక్రవారం డ్రైడేగా పరిగణించి నీటి నిల్వలని శుభ్రపరిచి ఆరబెట్టి తిరిగి నింపుకోవాలని,పరిసరాల పరిశుభ్రత పాటించాలని,దోమలు పుట్టకుండా,కొట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గంగాదేవి మరియు వైద్య సిబ్బంది , తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన లభిస్తున్నదని వాలేగాం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధిక తెలిపారు. శుక్రవారం స్థానిక ప్రాథమిక పాఠశాలలో తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులకు ప్రభుత్వ బడి ప్రవేశాల ప్రచార నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య లభిస్తుంది. అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉంటారు. పాఠశాలల్లో పూర్తిస్థాయిలో ఏర్పాటైన మౌలిక సదుపాయాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, ఉచిత పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ అందిస్తూ విద్యార్థులకు ఎంతో అండగా ఉంటున్నాయి. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు తీర్చిదిద్దబడ్డాయి. అయినా విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేటు పై మక్కువ చూపుతున్నారు. తద్వారా ప్రతి ఏటా బడి ఫీజుల రూపంలో రూ.వేలల్లో నష్టపోతున్నారు.ప్రభుత్వ పాఠశాలలపై ఆయా విద్యా సంస్థల సమీప ప్రాంతాల్లో విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. తద్వారా 2025, 2026 విద్యా సంవత్సరం అడ్మిషన్లపై దృష్టిపెట్టారు.ఇలాంటి పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నామని సర్కారు బడుల్లోనే విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తున్నట్లు,పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సోనియా,లక్ష్మణ్,ఏఏపీసీ, గ్రామ కార్యదర్శి పోతన్న,విడిసీ అధ్యక్షులు రాందాస్,విద్యార్థులు,తల్లిదండ్రులుపోతన్న,జోతి,లక్ష్మి,గ్రామ ప్రజలు తదితరు ఉన్నారు.

# బోరిగాం ఘటనపై స్పందించిన నారాయణరావు పటేల్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16 (నిజం చెపుతాం)బైంసా టౌన్ లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ముధోల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ బుధ పౌర్ణిమ సందర్భంగా ముధోల్ మండలం లోని బోరిగం గ్రామం లో ఏదైతే ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగిందో బోరిగం లో దురదృష్టకరం ఏది ఏమైనప్పటికీ ఇరువర్గాలు సమర్సముగా కూర్చొని పరిస్కరించుకొని మరియు అదే రోజు కలెక్టర్ ఎస్పీ రావడం జరిగింది మరియు కలెక్టర్ అక్కడి పరిస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం జరిగింది అలాగే నేడు రెవెన్యూ మినిస్టర్ మన నియోజకవర్గానికి రాబోతున్నారు కావున వారి దృష్టికి కూడా ఈ సమస్యను తీసుకెళ్తానని మాట్లాడేరు మరియు వాళ్ళు ఒక వేళ కూర్చొని పరిష్కరించడానికి అవకాశం ఉంటే నా వంతు నేను కూడా ప్రయత్నం చేస్తా వాళ్లకి ఒకటే మనవి చేస్తున్న మనం కలిసి మెలిసి ఉంటే మంచిది కలిసి ఉంటేనే సుఖము ఉందని ఉద్దేశంతో మనం ఎన్నో తరతరాల నుంచి కలిసి ఉంటున్నాం చిన్నచిన్న విషయంలో రెండు వర్గాల్లో కొంతమంది రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తారు ఆ రెచ్చగొట్టే ప్రయత్నాన్ని ప్రోత్సహించకుండా సమరహస్య పూర్వంగా అధికార సమక్షంలో ఇరువర్గాల సమక్షంలో ఆ సమస్యను పరిష్కరించుకుందామని మాట్లాడేరు, ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ ముత్యం రెడ్డి గంగారెడ్డి బషీర్ బంక బాబు దేవి దాస్ రామచంద్ర రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు

# జొన్న కొనుగోలు బంధు రేపు...

ఇచ్చోడ16(నిజం చెబుతాం న్యూస్) ఇచ్చోడ మండలంలోని రైతులకు అందరికీ, తెలియజేయునది .ఏమనగా ఈ రోజు ఇచ్చోడ మార్కెట్ యాడులో జోన్నల నిల్వలు ఎక్కువగా వచ్చినందున అలాగే వాతావరణం సరిగా లేనందున రేపు శనివారం మరియు ఆదివారం ఈ రెండు రోజులు జొన్నల కొనుగోళ్లు తాత్కాలికంగా నిలిపివేయనైనది.కావున రైతు సోదరులందరు అర్థం చేసుకోగలరు తేది 19.05.2025 సోమవారం నుండి షెడ్యూల్ ప్రకారం జోన్న లు మార్కెట్ యాడుకు తీసుకుని రాగలరని రైతు సోదరులందరికీ సెంటర్ ఇంచార్జ్ %రూవీజ% ఇచ్చోడ మార్కెట్ గారు తెలిపారు.

# యాసంగి ధాన్యం సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా చూడాలి



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో మే 16(నిజం చెపుతాం)జిల్లాలో యాసంగి ధాన్య సేకరణ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు తలెత్తకుండా సజావుగా సాగుతోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. హైదరాబాద్ నుండి శుక్రవారం మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలసి జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పౌర సరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఇప్పటివరకు జిల్లాల వారీగా కొనుగోలు చేసిన ధాన్యం, అంచనాల వివరాలను కలెక్టర్లతో సమీక్షించారు. రైతుల నుంచి వరి ధాన్యాన్ని సమర్థవంతంగా కొనుగోలు చేసి, వెంటనే మిల్లులకు తరలించాలని సూచించారు. లారీల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, ఎక్కడా అధికంగా తూకం వేయకూడదని అధికారులకు మంత్రి స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగుతుందని తెలిపారు. ఇప్పటివరకు జిల్లాలో కొనుగోలు చేసిన వరి ధాన్యం వివరాలు, ఇంకను కొనుగోలు చేయాల్సిన అంచనాలు వెల్లడించారు. కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు ప్రక్రియను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని, ట్యాబ్‌ల ద్వారా రోజువారీగా కొనుగోలు వివరాలు నమోదు చేయాలని సూచించారు. రిజిస్టర్లు పకడ్బందీగా నిర్వహించాలని, తేమ పేరుతో రైతులనుండి అధికంగా ధాన్యం సేకరిస్తే సంబంధిత కేంద్రాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే 60 శాతం ధాన్యం సేకరణ పూర్తి అయిందని, రైతులెవరూ ఆందోళన చెందవద్దని ప్రతి ధాన్యపు గింజను కొనుగోలుకు చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ వివరించారు ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, ఆర్డీవో, ఇంచార్జీ డి ఎస్ ఓ కోమల్ రెడ్డి, సివిల్ సప్లయిస్ డిఎం సుధాకర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కారు కమీషన్ సర్కారుగా మారిందన్న కేటీఆర్

తెలంగాణలో మంత్రులు కమీషన్లు తీసుకోకుండా ఏ పనీ చేయడం లేదంటూ మంత్రి కొండా సురేఖ చేసినట్లుగా ప్రచారంలో ఉన్న వ్యాఖ్యలపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. ఈ వ్యాఖ్యల నేపథ్యంలో, కనీసం ఇప్పటికైనా కొన్ని నిజాలు బయటపెట్టినందుకు కొండా సురేఖకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానంటూ ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా వ్యంగ్యాస్త్రాలు సంధించారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 'కమీషన్ సర్కార్'గా మారిపోయిందని ఆరోపించారు.మంత్రి కొండా సురేఖ వ్యాఖ్యలను ప్రస్తావిస్తూ కేటీఆర్ తన ట్వీట్‌లో పలు కీలక ఆరోపణలు చేశారు.
"తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఒక 'కమీషన్ సర్కార్'గా నడుస్తోందన్నది ఇప్పుడు బహిరంగ రహస్యమే. ఈ ప్రభుత్వంలో ఫైళ్లపై సంతకాలు పెట్టాలంటే మంత్రులు, వారి సహచర మంత్రులు ఏకంగా 30 శాతం కమీషన్ తీసుకుంటున్నారు" అని కేటీఆర్ ఆరోపించారు. ఇది అత్యంత దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.గతంలో సచివాలయంలో కొందరు కాంట్రాక్టర్లు ఇదే కమీషన్ల వ్యవహారంపై ధర్నా చేసిన ఘటనను కేటీఆర్ గుర్తుచేశారు. ఆ సంఘటనే ఈ ప్రభుత్వంలో మంత్రుల కమీషన్ల భాగోతాన్ని బహిర్గతం చేసిందని ఆయన వ్యాఖ్యానించారు.
మంత్రుల పేర్లు బయటపెట్టాలి: సురేఖకు కేటీఆర్ సవాల్
ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖకు కేటీఆర్ ఒక విజ్ఞప్తి చేశారు. "కమీషన్లు తీసుకుంటున్న ఆ మంత్రుల వివరాలను, వారి పేర్లను ప్రజల ముందు బహిర్గతం చేయాలి" అని ఆయన డిమాండ్ చేశారు. నిజాలు మాట్లాడినందుకు అభినందిస్తున్నానని, అయితే, ఆరోపణలకు మరింత బలం చేకూర్చేలా వివరాలు వెల్లడించాలని కోరారు.
అంతేకాకుండా, ఇదే అంశంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. "మీ సొంత కేబినెట్ మంత్రి చేసిన ఈ తీవ్ర ఆరోపణలపై మీరు దర్యాప్తుకు ఆదేశించగలరా?" అని వారిని ప్రశ్నిస్తూ కేటీఆర్ తన ట్వీట్‌ను ముగించారు. ఈ ట్వీట్ ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

# బెజవాడలో బీజేపీ తిరంగా ర్యాలీ...



విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మోగింది. ఆపరేషన్ సిందూర్ విజయవంతమైన నేపథ్యంలో నేడు నగరంలో వేలాది మంది ప్రజలు, విద్యార్థులతో ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. బీజేపీ, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, నగరవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ జెండాలను చేతబూని తమ దేశభక్తిని చాటుకున్నారు. విద్యార్థులు ఆలపించిన దేశభక్తి గీతాలు జాతీయ సమైక్యత, సమగ్రత స్ఫూర్తిని ఇనుమడింపజేశాయి.మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో చూపించాం: చంద్రబాబుఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, జాతీయ జెండాను చూడగానే ప్రతి ఒక్కరిలో దేశభక్తి, ఉద్వేగం ఉప్పొంగుతాయని అన్నారు. "మహిళల సిందూరం తుడిస్తే ఏం జరుగుతుందో ఆపరేషన్ సిందూర్ నిరూపించింది. ఉగ్రవాదులు ఈ దేశం వైపు కన్నెత్తి చూడకుండా గట్టిగా జవాబిచ్చాం. మన సైనిక దళాల పరాక్రమాన్ని దేశ ప్రజలంతా చూశారు. శత్రు భూభాగంలోకి వెళ్లి ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేశాం" అని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణలో ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి యువకులు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఉగ్రవాదులు ఎక్కడున్నా అంతం చేయాలన్నదే ప్రధాని మోదీ సంకల్పమని, భారత్‌పై దాడి చేస్తే అదే వారికి చివరి రోజవుతుందని చంద్రబాబు హెచ్చరించారు. దేశానికి సరైన సమయంలో మోదీ సరైన నాయకుడిగా నిలిచారని ప్రశంసించారు.దేశాన్ని పాలించుకోలేక భారత్ లో కల్లోలం సృష్టిస్తున్నారు: పవన్ కల్యాణ్ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, భారత్‌లో జరిగిన ఉగ్రదాడులన్నింటి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందని ఆరోపించారు. "వారి దేశాన్ని వారు పాలించుకోలేక, అభివృద్ధి చెందుతున్న భారత్‌లో కల్లోలం సృష్టించేందుకు ప్రయత్నిస్తున్నారు. దేశ విభజన జరిగినప్పటి నుంచి మనపై అనేక దాడులు జరిగాయి. మన అభివృద్ధిని చూసి పాకిస్థాన్ అసూయతో రగిలిపోతోంది" అని అన్నారు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీ నాయక్ వంటి వీరులు దేశభక్తికి నిలువెత్తు నిదర్శనమని కొనియాడారు. ఇలాంటి కీలక సమయంలో ప్రధాని మోదీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని, ఇది కొత్త భారతం అని పాకిస్థాన్ గ్రహించాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. తిరంగా యాత్రలో పాల్గొన్న ప్రజలకు ఆయన అభినందనలు తెలిపారు.

